# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంచిక :02 సంపుటి :177 ఎడిటర్ : వి. శ్రీనివాసరావు పేజీలు :8 మంగళవారం సెప్టెంబర్ 16 2025


## చరిత్ర చెరిపేస్తే చెరగదు:

-ఐదు మెడికల్ కాలేజీలపై మాజీ మంత్రి విడదల రజని ట్వీట్

-రెండు సంవత్సరాల క్రితం కాలేజీలు ప్రారంభమయ్యాయని వెల్లడి

-ఇది జగన్ తీసుకున్న చారిత్రక నిర్ణయమన్న మాజీ మంత్రి



2

## విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి

జూబ్లీహిల్స్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ వ్యాఖ్యలు

హైదరాబాద్ అనాథ అయిపోయిందంటూ ఆవేదన

వర్షాలకు ముగ్గురు చనిపోయినా మంత్రులు పట్టించుకోలేదని విమర్శ



2

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను కొనియాడిన జగన్

-ఇంజినీర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జగన్

-మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు చిరస్మరణీయమని ట్వీట్

-దేశం గర్వించదగ్గ నిపుణుడు అని కొనియాడిన జగన్



2

## పనితీరు బాగుంటేనే

# కొనసాగింపు..

## కలెక్టర్లకు సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్

"కార్యాలయాల్లో కూర్చుని కాగితాలు చూస్తే అంతా సవ్యంగానే కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయి వాస్తవాలు వేరుగా ఉంటాయి. అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను గ్రహించాలి," అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలంటే క్షేత్రస్థాయి అనుభవమే కీలకమని ఆయన నొక్కి చెప్పారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సోమవారం ప్రారంభమైన రెండు రోజుల కలెక్టర్ల సదస్సు తొలి రోజు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా నియమితులైన కలెక్టర్లకు రాష్ట్ర ప్రజలు, మంత్రివర్గం తరపున శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ పాలనలో ప్రధాని, ముఖ్యమంత్రి తర్వాత జిల్లా స్థాయిలో కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులని చంద్రబాబు అభివర్ణించారు. "ఒక జిల్లా రూపురేఖలను మార్చే ప్రధాన బాధ్యత కలెక్టర్లదే. ప్రభుత్వం రూపొందించిన విధానాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాల్సింది మీరే. అందుకే సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతోనే సీఎస్, డీజీపీల నుంచి క్షేత్రస్థాయి అధికారుల వరకు నియామకాలు చేపట్టాం. ఎమ్మెల్యేల ఎంపిక, మంత్రివర్గ కూర్పులో ఎలాంటి నిశిత పరిశీలన చేశామో, అదే తరహాలో సమర్థులైన వారిని కలెక్టర్లుగా నియమించాం. మీరంతా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలి," అని ఆయన ఆకాంక్షించారు.

**పనితీరే కొలమానం.. విఫలమైతే చర్యలు తప్పవు**

అధికారులకు తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇస్తూనే, పనితీరు విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "పనితీరు చక్కగా ఉన్న అధికారులను నేను ఎప్పుడూ మార్చలేదు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు రిజర్వ్ బ్యాంక్ వంటి ఉన్నత సంస్థలకు వెళ్లారు

-కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవాలు గ్రహించాలని కలెక్టర్లకు సీఎం సూచన

-సమర్థంగా పనిచేసే అధికారులకు పూర్తి మద్దతు ఉంటుందని భరోసా

-పనితీరులో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తప్పవని స్పష్టం చేసిన సీఎం

-డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ వృద్ధి సాధించడమే లక్ష్యమన్న చంద్రబాబు

-స్వర్ణాంధ్ర విజన్ 2047 పత్రమే అధికారులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి

-సూపర్ సిక్స్ పథకాల విజయవంతం, సంక్షేమం-అభివృద్ధిపై సమీక్ష

2





2

## ఇచ్చిన మాట ప్రకారం ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం

మెగా డీఎస్సీ-2025 తుది ఎంపిక జాబితా విడుదల

ఎక్స్ ఖాతా ద్వారా ప్రకటించిన మంత్రి నారా లోకేశ్

150 రోజుల రికార్డు సమయంలో నియామక ప్రక్రియ పూర్తి

సీఎం చంద్రబాబు తొలి సంతకంతో నెరవేరిన హామీ

అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న ఫలితాలు



2

## సాంకేతికతతో పాటే నియంత్రణ పరుగెత్తాలి

-నిర్మలా సీతారామన్

-ఆవిష్కరణలను అడ్డుకోని రీతిలో నిబంధనలు ఉండాలని స్పష్టీకరణ

-ఏఐలో భారత్ నాయకత్వ పాత్ర పోషించడమే లక్ష్యమన్న కేంద్ర మంత్రి

-ఉద్యోగాలపై ఏఐ ప్రభావాన్ని జాగ్రత్తగా అంచనా వేయాలని సూచన

-నీతి ఆయోగ్ నివేదిక విడుదల కార్యక్రమంలో మంత్రి కీలక వ్యాఖ్యలు

## యూరియా వాడకంతో క్యాన్సర్ ముప్పు:

సీఎం చంద్రబాబు హెచ్చరిక

-యూరియా అతివాడకంతో క్యాన్సర్ వచ్చే అవకాశాలున్నాయన్న సీఎం చంద్రబాబు

-ఏపీలో టాప్-5 వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటిగా ఉందని వెల్లడి

-ఇదే పరిస్థితి కొనసాగితే క్యాన్సర్‌లో నంబర్-1 అవుతామని ఆందోళన

-వచ్చే ఏడాది నుంచి అవసరమైన మేరకే యూరియా వినియోగం

-రైతులకు మైక్రో న్యూట్రియంట్స్‌ను సప్లిమెంట్లుగా ఇవ్వాలని సూచన

-యూరియా దుష్ప్రభావాలపై పంజాబ్‌ను కేస్ స్టడీగా తీసుకోవాలన్న సీఎం

2



## ఎన్నికల సంఘం ప్రధాని మోదీ చేతిలో బందీ అయింది

-ఎన్నికల సంఘం ప్రధాని మోదీ నియంత్రణలో పనిచేస్తోందన్న వైఎస్ షర్మిల

-ఈసీ పూర్తిగా బీజేపీ ఎన్నికల ఏజెంట్‌గా మారిపోయిందని తీవ్ర ఆరోపణ

-కర్ణాటక, మహారాష్ట్రలలో జరిగిన ఓట్ల అవకతవకలను ప్రస్తావించిన షర్మిల

-దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం

-రాష్ట్రంలో నేటి నుంచి అక్టోబర్ 15 వరకు సంతకాల సేకరణ కార్యక్రమం

కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) పనితీరుపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో బందీగా మారిందని, బీజేపీకి ఎన్నికల ఏజెంట్‌గా పనిచేస్తోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలంతా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.

ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ఈసీ, పూర్తిగా బీజేపీ

2



ప్రయోజనాల కోసం పనిచేస్తోందని షర్మిల ఆరోపించారు. కేవలం ఎన్నికల సంఘమే కాకుండా సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను శాఖ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలన్నీ ప్రధాని మోదీ గుప్పిట్లో ఉన్నాయని, ఆయన ఆదేశాల మేరకే పనిచేస్తున్నాయని విమర్శించారు.

## నరసాపురానికి డబుల్ ధమాకా..

-వందే భారత్, మైసూరు రైళ్లకు కేంద్రం పచ్చజెండా



2

## రాజకీయ పార్టీలు 'పని ప్రదేశాలు' కావు.. లైంగిక వేధింపుల చట్టం వర్తించదు: సుప్రీంకోర్టు

2

# పనితీరు బాగుంటేనే కొనసాగింపు..

. మీకు నా పూర్తి మద్దతు ఉంటుంది. కానీ, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడను. ప్రభుత్వం అందించే ప్రతి సేవలోనూ ప్రజల సంతృప్తే మనకు కొలమానం కావాలి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి," అని ఆయన హెచ్చరించారు. ఈ కలెక్టర్ల సదస్సు రాష్ట్ర పాలనలో ఒక కొత్త ఒరవడిని సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు.

**'సూపర్ సిక్స్'తో సంక్షేమంలో నూతన అధ్యాయం**

ఎన్డీఏ కూటమిపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై ఉందని చంద్రబాబు గుర్తుచేశారు. "సంపద సృష్టించి, ఆదాయం పెంచి, ఆ ఫలాలను సంక్షేమం ద్వారా ప్రజలకు పంచుతామని చెప్పాం. ఆ మాటను ప్రజలు విశ్వసించే మాకు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అఖండ విజయాన్ని అందించారు. చెప్పినట్టుగానే సూపర్ సిక్స్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నాం" అని తెలిపారు.

దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమమైన పెన్షన్ల పథకం ద్వారా 64 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తున్నామని, 'తల్లికి వందనం'తో ప్రతి విద్యార్థికీ ఆర్థిక చేయూత అందిస్తున్నామని వివరించారు. 'స్త్రీశక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని విమర్శించిన వారికి దాని విజయమే సమాధానం చెప్పిందన్నారు. ఈ పథకం వల్ల ఆర్టీసీలో ఆక్యుపెన్సీ 90 శాతానికి పెరిగిందని, ఇందుకు కృషి చేసిన ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు.

దీపం-2 ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, అన్నదాత సుఖీభవ కింద తొలి విడతగా రూ.7 వేలు అందించామని, అక్టోబర్ 1న ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు అందజేస్తామని ప్రకటించారు.

**డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్**

"డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్ సాధించాలన్నదే మా లక్ష్యం," అని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి 15 శాతం వృద్ధి రేటు సాధించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు, 2029 నాటికి జీఎస్‌డీపీని రూ.29 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ.4.67 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. కేంద్రం రూపొందించిన 'వికసిత్ భారత్ 2047'కు అనుగుణంగా రాష్ట్రం 'స్వర్ణాంధ్ర విజన్ 2047'ను రూపొందించిందని, ఈ విజన్ డాక్యుమెంటే అధికారులందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలని ఆయన పిలుపునిచ్చారు.

**పాలనాపరమైన కీలక ఆదేశాలు**

గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని, వారసత్వ ఆస్తులను సైతం కబ్జా చేసే దుస్థితి తలెత్తిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. భూ వివాదాలకు ఆస్కారం లేకుండా, రిజిస్ట్రేషన్ పత్రాలను ట్యాంపర్ చేయకుండా పటిష్ఠమైన వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. జీఎస్టీ రెండో దశ సంస్కరణల ఫలాలు ప్రజలందరికీ చేరేలా నెల రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.

జాతీయ, రాష్ట్ర రహదారులపై గుంతలు లేకుండా చూడాలని, లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించాలని, మానవ వనరుల నైపుణ్యం పెంచాలని ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ, కాలుష్యరహిత పర్యావరణం, ఐటీ సేవల అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సాంకేతికతతో పాటే నియంత్రణ పరుగెత్తాలి

కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - AI) సాంకేతికత ఒక స్ప్రింటర్ వలె వేగంగా పరుగెడుతోందని, దానికి అనుగుణంగా నియంత్రణ వ్యవస్థ కూడా అంతే వేగంతో కదలాల్సి ఉంటుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూనే నైతిక విలువలను విస్మరించకుండా బాధ్యతాయుతమైన వినియోగాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.సోమవారం ఢిల్లీలో నీతి ఆయోగ్ రూపొందించిన "వికసిత భారత్ కోసం ఏఐ: ఆర్థిక వృద్ధికి అవకాశాలు" అనే నివేదికను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కృత్రిమ మేధ నిరంతరం అభివృద్ధి చెందుతున్న సాంకేతికత అని, దాని విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సాంకేతికతను పూర్తిగా తుడిచిపెట్టేలా నియంత్రణ ఉండకూడదు. బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించేందుకే మాకు నిబంధనలు అవసరం" అని ఆమె వివరించారు.ఏఐ రంగంలో ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా వెళ్లడమే కాకుండా ఈ సాంకేతికత వినియోగంలో భారత్ నాయకత్వ పాత్ర పోషించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ దిశగా నాస్కామ్ వంటి భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరంతరం చర్చిస్తోందని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, పట్టణ మౌలిక సదుపాయాల వంటి రంగాల్లో ప్రత్యేక ఏఐ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తుచేశారు. మెరుగైన నగరాలు, జీవన ప్రమాణాల కోసం ఏఐ పరిష్కారాలను అందించాలని ఆమె ఆకాంక్షించారు.అదే సమయంలో ఏఐ వల్ల ఎదురయ్యే సవాళ్ల పట్ల కూడా మంత్రి హెచ్చరించారు. ముఖ్యంగా ఉద్యోగాలపై దాని ప్రభావాన్ని జాగ్రత్తగా గమనించాలని, దేశ జనాభా ప్రయోజనానికి ఎలాంటి నష్టం కలగకుండా చూసుకోవాలని అన్నారు. వివిధ ఏఐ అప్లికేషన్లను పరీక్షించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఒక ప్రత్యేక శాండ్‌బాక్స్‌ను అభివృద్ధి చేస్తోందని ఆమె వెల్లడించారు. వికసిత భారత్ లక్ష్య సాధనలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని, అయితే ఆ ప్రయాణం బాధ్యతాయుతంగా సాగాలని ఆమె పునరుద్ఘాటించారు.

## రాజకీయ పార్టీలు 'పని ప్రదేశాలు' కావు.. లైంగిక వేధింపుల చట్టం వర్తించదు:

రాజకీయ రంగంలో పనిచేస్తున్న మహిళలకు లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోష్) కింద రక్షణ కల్పించాలంటూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. రాజకీయ పార్టీలకు, కార్యకర్తలకు మధ్య యజమాని-ఉద్యోగి సంబంధం ఉండదని, కాబట్టి రాజకీయ పార్టీలను 'పని ప్రదేశం'గా పరిగణించజాలమని సోమవారం స్పష్టం చేసింది.భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. రాజకీయ పార్టీలను 'పోష్' చట్టంలోని 'పని ప్రదేశం' నిర్వచనం కిందకు ఎలా తీసుకురాగలమని ధర్మాసనం ప్రశ్నించింది. పార్టీకి, దాని కార్యకర్తలకు మధ్య యజమాని-ఉద్యోగి బంధం లేనప్పుడు, ఈ చట్టం వర్తింపజేయడం సాధ్యం కాదని అభిప్రాయపడింది.అడ్వకేట్ యోగమాయ ఎం.జి. ఈ స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేశారు. 2022 మార్చిలో కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఆమె ఈ పిటిషన్‌లో సవాలు చేశారు. యజమాని-ఉద్యోగి సంబంధం లేనందున, రాజకీయ పార్టీలు అంతర్గత ఫిర్యాదుల కమిటీలను (ఐసీసీ) ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని అప్పట్లో కేరళ హైకోర్టు తీర్పు ఇచ్చింది.కేరళ హైకోర్టు తీర్పు వల్ల రాజకీయ, సినీ, మీడియా వంటి అనధికారిక రంగాలలో పనిచేస్తున్న ఎంతో మంది మహిళలు పోష్ చట్టం రక్షణకు దూరమవుతున్నారని పిటిషనర్ వాదించారు. 'యజమాని', 'ఉద్యోగి', 'పని ప్రదేశం' వంటి పదాలకు చట్టంలో విస్తృత అర్థం ఉందని, కానీ హైకోర్టు తీర్పు దాని స్ఫూర్తిని దెబ్బతీసేలా ఉందని పేర్కొన్నారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 19(1)(%స్త్ర%), 21 కింద కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని పిటిషన్‌లో ఆరోపించారు.గత నెలలో కూడా ఇదే తరహా ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) సీజేఐ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే తిరస్కరించింది. అయితే, కేరళ హైకోర్టు తీర్పును ప్రత్యేకంగా ఎస్ఎల్‌పీ ద్వారా సవాలు చేయవచ్చని అప్పుడు సూచించింది. కాగా, గతేడాది డిసెంబర్‌లో ఇలాంటి మరో పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, ఈ విషయంలో ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించడం గమనార్హం

## నరసాపురానికి డబుల్ ధమాకా..

పట్టాలెక్కనున్న తొలి వందే భారత్

నరసాపురం పార్లమెంట్ చరిత్రలో తొలిసారిగా వందే భారత్ రైలు సేవలు అందుబాటులోకి రానున్నాయి. చెన్నై నుంచి నరసాపురం వరకు ఈ రైలును నడిపేందుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపిందని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఒక ట్వీట్‌లో పేర్కొన్నారు. దీనికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను త్వరలోనే విడుదల చేసి, రైలు ప్రారంభ తేదీని దక్షిణ మధ్య రైల్వే ప్రకటిస్తుందని ఆయన వివరించారు. తన విజ్ఞప్తికి సహకరించిన రైల్వే మంత్రికి, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ నెల 19 నుంచే మైసూరుకు ప్రత్యేక రైలు

మరోవైపు, నరసాపురం నుంచి మైసూరుకు హైదరాబాద్ మీదుగా నడిచే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలుకు (07033 / 07034) కూడా ఆమోదం లభించింది. ఈ రైలు సర్వీసు ఈ నెల 19వ తేదీ నుంచే ప్రారంభం కానుంది. వారంలో రెండు రోజులు (సోమ, శుక్రవారం) ఈ రైలు అందుబాటులో ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ రైలు వల్ల హైదరాబాద్ వెళ్లే పశ్చిమ గోదావరి జిల్లా ప్రయాణికులకు ప్రయాణం మరింత సులభతరం కానుంది.ఈ ప్రత్యేక రైలు నరసాపురం నుంచి బయలుదేరి పాలకొల్లు, భీమవరం, ఆకివీడు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, నల్గొండ మీదుగా సికింద్రాబాద్ చేరుకుంటుంది. అక్కడి నుంచి బేగంపేట, వికారాబాద్, రాయచూర్, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, యెలహంక, బెంగళూరు సిటీ మీదుగా మైసూరుకు ప్రయాణిస్తుంది. నరసాపురం ప్రజలకు మరిన్ని మెరుగైన రైలు సేవలు అందించేందుకు కృషి చేస్తానని శ్రీనివాస వర్మ హామీ ఇచ్చారు.

## చరిత్ర చెరిపేస్తే చెరగదు:

వైసీపీ హయాంలో రాష్ట్రంలో ప్రారంభించిన ఐదు ప్రభుత్వ మెడికల్ కాలేజీల అంశంపై మాజీ మంత్రి విడదల రజని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "చరిత్ర చెరిపేస్తే చెరగదు" అంటూ ఆమె ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో తీసుకున్న కీలక నిర్ణయాలను, సాధించిన ప్రగతిని ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేశారు.సరిగ్గా రెండేళ్ల క్రితం, అంటే 2023 సెప్టెంబర్ 15న, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒకేసారి ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలలను చారిత్రాత్మక రీతిలో ప్రారంభించుకున్నామని తెలిపారు. విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల పట్టణాల్లో ఈ కళాశాలలు ప్రారంభమైనట్లు తన పోస్టులో పేర్కొన్నారు.ఈ మెడికల్ కాలేజీల ఏర్పాటును కేవలం విద్యా సంస్థల ప్రారంభోత్సవంగా చూడకూడదని విడదల రజని అభిప్రాయపడ్డారు. "ఇవి కేవలం కాలేజీలు కావు.... రాష్ట్ర ప్రజల ఆరోగ్య భవిష్యత్తు కోసం వైఎస్ జగన్ తీసుకున్న చారిత్రక నిర్ణయం.. ఇది వైసీపీ ముద్ర" అని ఆమె తన పోస్టులో స్పష్టం చేశారు. ఈ కళాశాలల ఏర్పాటు వెనుక జగన్ దార్శనికత ఉందని ఆమె కొనియాడారు.

## ఎన్నికల సంఘం ప్రధాని మోదీ చేతిలో బందీ అయింది

ఈ వాస్తవాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రజల ముందు ఉంచారని, ఇది నేటి భారత ప్రజాస్వామ్య దుస్థితికి నిదర్శనమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.తన ఆరోపణలకు బలం చేకూరుస్తూ, దేశంలో జరుగుతున్న ఓట్ల అవకతవకలకు సంబంధించి కొన్ని ఉదాహరణలను ఆమె ప్రస్తావించారు. కర్ణాటకలోని మహాదేవపుర నియోజకవర్గంలో ఏకంగా లక్ష దొంగ ఓట్లను నమోదు చేశారని, అవన్నీ నకిలీ ఫోటోలు, పేర్లు, చిరునామాలతో సృష్టించినవేనని ఆమె ఆరోపించారు. అదేవిధంగా, మహారాష్ట్ర ఎన్నికల సమయంలో పోలింగ్ చివరి గంటలో, అంటే సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య, అనూహ్యంగా 60 లక్షలకు పైగా ఓట్లు పోల్ అయ్యాయని, ఆ ఓట్లు ఎవరు వేశారో చెప్పడానికి ఈసీ వద్ద ఎలాంటి ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ లేదని ఆమె దుయ్యబట్టారు.ఎన్నికలకు కేవలం ఐదు నెలల ముందు కోటికి పైగా కొత్త ఓట్లు నమోదు కావడం వెనుక పెద్ద కుట్ర ఉందని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగిస్తూ, వారికి అనుకూలంగా దొంగ ఓట్లను చేర్చడం ద్వారా ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఆమె మండిపడ్డారు. ఈ ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త పోరాటానికి సిద్ధమైందని తెలిపారు. ఈ పోరాటంలో భాగంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు ప్రకటించారు. సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజలందరూ ఇందులో పాల్గొని తమ మద్దతు తెలియజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు

## యూరియా వాడకంతో క్యాన్సర్ ముప్పు:

వ్యవసాయంలో యూరియాను విచ్చలవిడిగా వాడటం వల్ల ప్రాణాంతక క్యాన్సర్ మహమ్మారి బారిన పడే ప్రమాదం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే క్యాన్సర్ కేసులు ఆందోళనకర స్థాయిలో ఉన్నాయని, యూరియా వాడకాన్ని నియంత్రించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన హెచ్చరించారు.కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ రంగంపై జరిగిన సమీక్షలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమైన టాప్-5 వ్యాధుల్లో ఒకటిగా ఉందని ఆయన గుర్తుచేశారు. రైతులు అధిక దిగుబడి వస్తుందనే అపోహతో యూరియాను పరిమితికి మించి వాడుతున్నారని, ఈ ధోరణి ఇలాగే కొనసాగితే క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్యలో రాష్ట్రం దేశంలోనే నంబర్-1 స్థానానికి చేరుకునే ప్రమాదం ఉందని అన్నారు.ఈ ప్రమాదాన్ని నివారించేందుకు యూరియా వాడకంపై రైతుల్లో విస్తృత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది నుంచి పంటలకు ఎంత అవసరమో అంతే పరిమాణంలో యూరియాను వినియోగించేలా చూడాలన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా సూక్ష్మ పోషకాలను (మైక్రో న్యూట్రియంట్స్) రైతులకు సప్లిమెంట్ల రూపంలో అందించాలని స్పష్టం చేశారు.యూరియా ఎక్కువగా వాడితే అధిక పంట దిగుబడి వస్తుందనుకోవడం కేవలం అపోహ మాత్రమేనని చంద్రబాబు అన్నారు. యూరియా అతివాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలను అర్థం చేసుకోవడానికి పంజాబ్ రాష్ట్రాన్ని ఒక కేస్ స్టడీగా తీసుకోవాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను కొనియాడిన జగన్

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇంజినీర్లకు 'ఇంజినీర్స్ డే' శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో ఒక సందేశాన్ని పోస్ట్ చేశారు.భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన సేవలను జగన్ స్మరించుకున్నారు. "దేశం గర్వించదగ్గ ఇంజినీరింగ్ నిపుణులు, ఎన్నో తాగు, సాగునీటి ప్రాజెక్టుల రూపశిల్పి భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారు. దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. విశ్వేశ్వరయ్య గారి జయంతి సందర్భంగా ఇంజనీర్లందరికీ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు" అని తన పోస్టులో పేర్కొన్నారు.భారతదేశపు గొప్ప ఇంజినీరింగ్ మేధావిగా పేరుగాంచిన సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య పుట్టినరోజైన సెప్టెంబర్ 15వ తేదీని ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 'ఇంజనీర్స్ డే'గా జరుపుకోవడం ఆనవాయతీగా వస్తోంది. ఈ సందర్భంగా దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్రను పలువురు గుర్తుచేసుకుంటున్నారు

## ఇచ్చిన మాట ప్రకారం ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం

ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయ అభ్యర్థుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ-2025 తుది ఎంపిక జాబితాను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఈ విషయాన్ని ఆయన తన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, రికార్డు స్థాయిలో కేవలం 150 రోజుల్లోనే ఈ నియామక ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశామని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్‌పైనే తొలి సంతకం చేసిన విషయాన్ని మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ హామీని నిలబెట్టుకుంటూ, పారదర్శకంగా నియామక ప్రక్రియను ముగించినట్లు పేర్కొన్నారు. తుది జాబితా సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి అధికారిక వెబ్ సైట్ %ఖ్ఖ్ఖ.ఖజూ౦ం౦ఎ.ఖజూఎటం౦.అఅ% లో అభ్యర్థులకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు.ఎంపికైన అభ్యర్థులకు మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "ఈ విజయం బాధ్యత, సేవతో కూడిన ఉపాధ్యాయ వృత్తికి ఆరంభం. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగా విధుల్లో చేరనున్న ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేయాలని సీనియర్ ఉపాధ్యాయులను కోరారు.ఈసారి అవకాశం దక్కించుకోలేని అభ్యర్థులు నిరుత్సాహపడొద్దని లోకేశ్ భరోసా ఇచ్చారు. "ఇచ్చిన హామీ ప్రకారం, ఇకపై ప్రతీ ఏటా డీఎస్సీ నిర్వహించడం జరుగుతుంది. పట్టుదలతో సాధన కొనసాగించండి, అవకాశం తప్పకుండా వస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ మాట నిలబెట్టుకుంటూ ఇంత త్వరగా నియామక ప్రక్రియ పూర్తి చేయడంపై నిరుద్యోగ యువత హర్షం వ్యక్తం చేస్తోంది

## విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి

"ఒక ఇంట్లో ఉన్నప్పుడు చిన్నచిన్న గొడవలు సహజం. వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలి కానీ, బజారున పడి కొట్లాడుకోవద్దు. కలిసికట్టుగా పనిచేయాలి" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరం అనాథగా మారిందని, నగరాన్ని పట్టించుకునే నాథుడే కరవయ్యాడని తీవ్రంగా ధ్వజమెత్తారు.వర్షాలకు నగరంలో ముగ్గురు యువకులు కొట్టుకుపోయి మరణిస్తే వారిని పరామర్శించేందుకు ఒక్క మంత్రి కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం ముగ్గురు మంత్రులను నియమించిన ప్రభుత్వం, వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. తాము 36 ఫ్లైఓవర్లు నిర్మిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం రోడ్ల మీద గుంతలు కూడా పూడ్చలేని దుస్థితిలో ఉందని విమర్శించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని, నేరాల రేటు 41 శాతం పెరిగిందని ఆరోపించారు. చందానగర్‌లో పట్టపగలే ఒక నగల దుకాణంలో దోపిడీ జరగడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తాము కొనసాగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు లేవని చెప్పి దాన్ని మూసివేసిందని కేటీఆర్ మండిపడ్డారు.ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటనతో 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందన్నారు. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గన్‌మన్ ఒక లారీ యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకున్నాడని, గన్‌మనే ఇలా చేస్తే ఇక ఎమ్మెల్యే ఎంత అవినీతికి పాల్పడి ఉంటారో అర్థం చేసుకోవచ్చని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో లక్ష మందికి ఇంటి పట్టాలు ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వేల ఇళ్లను కూలగొట్టిందని, ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని కేటీఆర్ నిలదీశారు. ఉపఎన్నికల తర్వాత ఇప్పుడు తిరుగుతున్న మంత్రులెవరూ కనిపించరని, ప్రజల కష్టాల కోసం పోరాడేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు

# నెరవాటి హాస్పిటల్ లో మహిళ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి: ఏఐవైఎఫ్.

నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జినాగరాముడు మాట్లాడుతూ వైద్యం నిర్లక్ష్యం చేసినటువంటి డాక్టర్ పై, నేరవాటి హాస్పిటల్ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలి,అదేవిధంగా ప్రైవేట్ హాస్పిటల్ లో నిండు గర్భిణీ స్త్రీ యొక్క ప్రాణాలు పోయినప్పటికి ఎటువంటి చర్యలు లేకపోవడం ప్రభుత్వ అధికారులే ఆత్మ విమర్శచేసుకోవాలని వారన్నారు. నెరవాటి హాస్పిటల్ లోజరిగినటువంటి సంఘటన మరి ఏ హాస్పిటల్లో జరగకుండా ఉండే విధంగా నేరవాటి హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని హెచ్చరించారు.నెరవాటి హాస్పిటల్ యజమాన్యం మరియు డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు బలి అయిందని మృతి చెందిన మహిళ కుటుంబాని50 లక్షలు హాస్పిటల్ యాజమాన్యమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఏ ప్రైవేట్ హాస్పిటల్ లో అయినా ఇలాంటి సమస్య తలెత్తకూడదని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సినిమా థియేటర్లను తలపించే విధంగా హాస్పిటల్ ఏర్పాటు చేసి పేద రోగుల ప్రజల నుంచి వేలాది రూపాయలను తీసుకొని హాస్పిటల్ కి వెళితే ఓపీలంటూ ,చెకప్పులంటూ స్కానింగ్ అంటూ అడ్వాన్స్ టెక్నాలజీ,అంటూ పుట్టగొడుగుల రోజుకు ఒక హాస్పిటల్ నంద్యాలలో ఏర్పాటు చేస్తున్నప్పటికీ డీఎంహెచ్వో హాస్పిటల్కు ఎటువంటి నిబంధన లేకపోయినా చూసి చూడనట్టుగా వ్యవహరించడంచాలా బాధాకరమన్నారు.ఇప్పటికైనా స్పందించి డిఎంహెచ్వో ప్రైవేట్ హాస్పిటల్ ను విజిట్ చేసి వాటిపైన చర్యలు తీసుకోవాలనిఅప్పుడే నిజమైన పేద రోగులకు వైద్యం అందుతుందని వారు తెలిపారు.కేవలం డబ్బు కోసమే హాస్పిటల్లో నెలకొల్పి తూతూ మంత్రంగా వైద్య సేవలు అందిస్తూ అత్యధిక సౌకర్యాలతో మా హాస్పిటల్ లో వైద్య సేవలు అందిస్తామని బయట బోర్డులు పెట్టి వైద్యం కోసం వచ్చినటువంటి ప్రజల యొక్క రోగమే తమ ఆయుధముగా భావిస్తూ ఉన్నటువంటి ప్రైవేట్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు డిమాండ్




చేశారు.లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు మరింత తీవ్రతం చేస్తామని పేద రోగుల అండగా ఉంటామని ఏఐవైఎఫ్ గా తెలియజేస్తున్నమ్మన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మధు ,పాములేటి, భాష, తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా టీ నర్సాపురంలో ఇంజనీర్లకు ఆత్మీయ సత్కారం

టీ.నర్సాపురం, మండలం రిపోర్టర్ – మంగరాజు (శుభోదయం న్యూస్): ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా ఏలూరు జిల్లా టీ నర్సాపురంలో సామాజిక సేవా కార్యకర్తల ఆధ్వర్యంలో సోమవారం నాడు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీమతి డి సంపత్ కుమారి, గృహ నిర్మాణ సంస్థ వర్క్ ఇన్స్పెక్టర్ సొంగా రాజు లని శాలువాలు ,పూల మొక్కలతో ఘనంగా సత్కరించారు.శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు . టీ నర్సాపురం ఎంపీడీవో శ్రీమతి నగ రాజకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఇంజనీర్ల దినోత్సవము సెప్టెంబరు పది హేనవ తేదీన జరుపుకుంటున్నామని, సుప్రసిద్ధ ఇంజనీర్ పండితుడు, ప్రముఖ అధికారి, 1912 నుండి 1919 వరకు మైసూర్ దివాన్ గా పనిచేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య (1861–1962) గౌరవార్థం, ఆయన పుట్టినరోజుని ఇంజనీర్ల దినోత్సవముగా జరుపుకుంటున్నామని, ఆయన భారతదేశంలో అనేక నదులపై ఆనకట్టలు, వంతెనలు కట్టి నీటిపారుదల, త్రాగునీరు పథకాల ద్వారా




జలవనరుల సద్వినియోగానికి అంతర్జాతీయంగా పేరుపొందారని,ఈయనకు పేరు తెచ్చిన పథకాలలో కృష్ణ రాజ సాగర్ ఆనకట్ట, దానికి ఆనుకొని వున్న బృందావన ఉద్యానవనం, భద్రావతి ఇనుము, ఉక్కు కర్మాగారం, మైసూర్ చందనపునూనె కర్మాగారం, బ్యాంక్ ఆఫ్ మైసూరు స్థాపన ముఖ్యమైనవి అని అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారతరత్న ఇచ్చి గౌరవించుకున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారికి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు యస్ డి నా సర్ పాషా, జమీల బేగం, కొరివి వెంకటేశ్వర రావు, కొరివి నాగేశ్వరరావు, పింగుల మధు, బొడ్డపాటి రమేష్, నార్లపాటి ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు జి మణికుమారి, ఏపీవోలు బి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సి ఓ కట్టప్ప, బి ఎఫ్ టి వెంకట్, పి శేఖర్ జూనియర్ అసిస్టెంట్ పి రఘు, సిహెచ్ హారిక సహాయకురాలు కుమారి,తదితరులు పాల్గొన్నారు.

# మోటర్ల వైర్లు దొంగల్ని పట్టుకున్నచాట్రాయి పోలీసులు

చాట్రాయి, మండలం రిపోర్టర్ – చంద్రశేఖర్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చాట్రాయి మండలం లోని రైతుల పొలాల్లో మోటర్లు మరియు విద్యుత్ కేబుల్ వైర్లు దొంగలిస్తున్న దొంగలను సోమవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు చాట్రాయి ఎస్ఐ డి రామకృష్ణ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు మరియు నూజివీడు డిఎస్పి కె వి వి ఎన్ వి ప్రసాద్ పర్యవేక్షణలో నూజివీడు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే రామకృష్ణ ఆధ్వర్యంలో చాట్రాయి ఎస్సై డి రామకృష్ణ మరియు వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడు చేసి అనుమానితుల కదలికలపై పూర్తి నిఘ ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలోనే ఎస్సై రామకృష్ణ కి రాబడిన సమాచారం మేరకు సోమవారం తుమ్మ గూడెం గ్రామ శివారు ఎన్ఎస్పి కాలువ వద్ద ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకో వడంజరిగిందనీ తెలిపారు. తుమ్మ గూడెం గ్రామానికి చెందిన ఎర్రా కేశవరావు కుమారుడు నాగవాసు, (31సః) మాదల వెంకట బసవరావు కుమారుడు భవాని శంకర్ (31సః) ఇద్దరూ కలసి రాత్రి సమయం లో చాట్రాయి మండలం లోని వివిధ రైతుల పొలాలలో ఉన్న బోరు మోటర్లు మరియు కరెంటు కేబుల్ వైర్లు దొంగతనం చేసే వారిని తెలిపారు. వీరిపై 1)సి ఆర్ నెంబర్ 121/ 2025 యు/ఎస్303(2) బిఎన్ ఎస్ ఆఫ్ చాట్రాయి పి ఎస్,2)సి ఆర్ నంబర్ 122/2025 యు/ఎస్ 303(2) బిఎన్ఎస్ ఆఫ్ చాట్రా యి పి ఎస్.3)సి ఆర్ నంబర్123/2025 యుఎస్ 303 (2)బిఎన్ ఎస్ ఆఫ్ చాట్రాయి పిఎస్.4) సి ఆర్ నంబర్ 124/2025యుఎస్331 (4)305(ఎ)బిఎన్ఎస్ ఆఫ్ చాట్రాయి పిఎస్ తదితర




కేసులు నమో దు చేసినామని తెలిపారు.ముద్దాయిలనుండి 3 బోరు మోటర్లు, ఒక పంపు చెట్టు, 900 అడుగుల కరెంట్ కేబుల్ వైరు కలిపి మొత్తం 1,50,000 విలువ చేస్తాయన్నారు. ఈ కేసులో ముద్దాయిలను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన చాట్రాయి ఎస్సై డి రామకృష్ణ మరియు హెడ్ కానిస్టేబుల్ జి శ్రీనివాసరావు, కానిస్టేబుల్ కె మునేంద్రరావు, పి వెంకటేశ్వరరావులను నూజివీడు రూరల్ సీఐ కే రామకృష్ణ అభినందించారని తెలిపారు. ప్రజలందరూ కూడా జాగ్రత్తగా మరియు అప్రమత్తంగా ఉండాలని మరియు ఏదైనా అనుమానం ఉన్నయెడల పోలీసు వారికి తెలియజేయాలని మరియు ప్రతి రైతు వీలైనంతవరకు వారి పొలాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగాఎసై డి రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగ, ఉపాధి హామీలపై శ్రీ సిమెంట్ మొండి చేయి

## -శ్రీ సిమెంట్ యాజమాన్యంపై ఇనపరాజుపల్లె ,కాచవరం గ్రామస్తులు ఆర్డీవోకు ఫిర్యాదు

కారంపూడి, మండల జర్నలిస్ట్ ఆర్కే (శుభోదయం న్యూస్) : మండలంలోని ఇనుపరాజుపల్లి గ్రామ సమీపంలో నిర్మించిన శ్రీ సిమెంట్ యాజమాన్యం ఉద్యోగ ఉపాధి హామీపై మొండి చూపడంతో ఇనుపరాజుపల్లి,కాచవరం గ్రామస్థులు గురజాల ఆర్డీవో మురళీకృష్ణ కు ఫిర్యాదు చేసినట్లు మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా గోళ్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం రెండు గ్రామాల రైతులు సుమారు పదకొండు వందల ఎకరాల సాగు భూమిని ఇచ్చామని పొలాలు కొనుగోలు చేసే సమయంలో అర్హత ఉన్న రైతుల పిల్లలకు శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తామని అర్హత లేని వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి అయ్యి రెండు సంవత్సరాలు కావస్తున్నా స్థానికులకు ఒక్కరికి కూడా శాశ్వత ఉద్యోగ అవకాశం కల్పించకపోగా కాంట్రాక్ట్ పద్ధతి లో పని చేస్తున్న స్థానికులను తొలగించి ఇతర రాష్ట్రాల వారికి అవకాశం కల్పిస్తున్నారని అన్నారు.ఇదేమిటి అని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా మాట్లాడుతూ రైతులను కించపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తాము సాగు భూములు ఇచ్చింది స్థానికులకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాల కోసమేనని కానీ యాజమాన్యం మాత్రం స్థానికులను పక్కన పెట్టి ఇతర రాష్ట్రాల వారికి అవకాశం ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని ఆయన అన్నారు. స్థానికులను తొలగించి ఇతర రాష్ట్రాల వారికి అవకాశం ఇస్తే సహించే ప్రసక్తే లేదు అని తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే వరకూ పోరాడతామని స్పష్టం చేశారు.ఆర్డీవో మురళీకృష్ణ యాజమాన్యం తో మాట్లాడి వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం కారంపూడి తహసీల్దార్ కు కూడా వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు గుర్రపుసాల శ్రీనివాసరావు, చల్ల కొండలు,నున్నా జనార్ధన్, చల్ల సుబ్బయ్య, జీనుగు నాగరాజు,కాచవరం గ్రామస్థులు నాగూర్,వెంకయ్య,సురేష్ తదితరులు పాల్గొన్నారు.







# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ ఇంజనీర్ల దినోత్సవం.

నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకుని 15 వ తేదీ సోమవారం జాతీయ ఇంజనీర్ల దినోత్సవం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఈ. ఎస్.సి.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో ఘనంగా నిర్వహించారు.నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సభా కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శైలేంద్ర కుమార్,డాక్టర్ గెలిచి సహదేవుడు,డాక్టర్ రవి కృష్ణ అతిథులుగా పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవిత విశేషాలు వివరించారు.ప్రిన్సిపల్ శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో, అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర విశిష్టమైనదని అన్నారు. డాక్టర్ సహదేవుడు, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్య బయో మెడికల్ ఇంజనీరింగ్ లో, వ్యవసాయ రంగంలో, సమాచారం విప్లవంలో ఇంజనీర్ల పాత్ర అద్వితీయ మైనదని అన్నారు.డిస్ట్రిక్ట్ పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి సౌజన్యంతో ముగ్గురు ఇంజనీరింగ్ అధ్యాపకులకు పురస్కారాలు, కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు, అందజేశారు.కళాశాల సీనియర్ అధ్యాపకులు సంజీవ రాయుడు, విద్యా శ్రీ, సాయినాథ రెడ్డి లను శాలువా,జ్ఞాపికలతో సత్కరించి, లయన్స్ క్లబ్ జాతీయ ఇంజనీర్స్ దినోత్సవ పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, కార్యక్రమ స్పాన్సర్, రీజియన్ చైర్మన్ పీ.వీ.సుధాకర్ రెడ్డి,లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ నిజాముద్దీన్, సభ్యులు మేడం చంద్రశేఖర్, కళాశాల అధ్యాపకులు రఘునాథరెడ్డి,రాజేష్, ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగి ఆవేదనా సదస్సును జయప్రదం చేయండి

ఏలూరు జిల్లా ప్రతినిధి –ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏఐవైఎఫ్ ఏలూరు జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి రాజు పిలుపు మేరకు ఏలూరు జిల్లా చింతలపూడిరాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 17 న విజయవాడలో జరగనున్న 'నిరుద్యోగుల ఆవేదన సదస్సును ' జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వినర్ తొర్లపాటి రాజు పిలుపునిచ్చారు.చింతలపూడి స్థానిక సిపిఐ కార్యాలయం లో నిరుద్యోగ ఆవేదన సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని,నిరుద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి 3 వేలు చెల్లించాలని,అమరావతి



రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించి అన్ని ప్రాంతాలవారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు 70 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ప్రభుత్వవిద్యాలయాల్లో ప్రొపెసర్,లెక్షరర్,టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బందితో పాటు లైబ్రరీలలో ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేయాలని,ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను అన్ని విభాగాల్లోనూ భర్తీ చేయాలన్నారు.అలాగే వాలంటీర్ లను కొనసాగిస్తూ వాలంటీర్ లలో విద్యార్హత ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో భర్తీకి అవకాశం కల్పించాలని,పేద నిరుద్యోగ యువతకు ఉచిత స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ఉచితంగా మెటీరియల్ ను అందించాలనే డిమాండ్లతో ఈ రాష్ట్ర నిరుద్యోగ సదస్సును నిర్వహించడం జరుగుతోందన్నారు.కావున ప్రభుత్వం శాసనసభ సమావేశాల్లో ఈ అంశాలపై చర్చించి,నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలన్నారు.అదేవిధంగా ఈనెల 17న విజయవాడలో జరగనున్న నిరుద్యోగుల ఆవేదన సదస్సుకు జిల్లాలోని యువత,నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు సాయిల అవినాష్ పిట్ట చందు తొర్లపాటి అంబేద్కర్ ముల్లగిరి నాని జి శాంసన్ పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఏలూరు జిల్లా ప్రతినిధి– ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏజెన్సీలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు.వర్షాల తీవ్రత కొనసాగుతున్నందున వ్యవసాయ పనుల కోసం వెళ్లే రైతులు, కూలీలు అలాగే ప్రయాణాలు చేసే వారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయరాదని, ప్రమాదకర ప్రయాణాలకు పాల్పడకూడదని హెచ్చరించారు.వర్షాలు తగ్గే వరకు అవసరం తప్ప ఇంటి బయటకు వెళ్లకూడదని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు. ప్రాణభద్రత కోసం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.



# టిడిపి మండల పార్టీ నూతన అధ్యక్షుడు బొల్లా నరసింహరావు ఘనంగా సన్మానం

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహారావు ను నరమారేల గ్రామ టిడిపి నాయకులు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మహాలక్ష్మి మిల్క్ డైరీ ఆఫీసులో నూతన మండల టిడిపి అధ్యక్షుడిగా బొల్లా నరసింహారావు నియమితులైన సందర్భంగా నర్రమారెళ్ల గ్రామ పంచాయతీ టిడిపి నాయకులు,మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు గుంటుపల్లి దశరథ రామయ్య, గుంటుపల్లి సుబ్బారాయుడు, చిట్టెటి మాలకొండాయ్య, దగ్గుల రవీంద్ర రెడ్డి, గ్రామ టిడిపి అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు,ఈదల వెంకట రమణయ్య,పోక నాయుడు, పోక శంకర్, గంధం ప్రభుదాస్,గంధం రాజరత్నం, మరియు టిడిపి శ్రేణులు షాలువలతో సత్కరించి అభినందించారు.



# గిరిజన గ్రామాలను సందర్శించిన... జిల్లా మలేరియా అధికారి నారెడ్ల మధుసూదన్రావు



దోర్నాల, మండల రిపోర్టర్ – ఆవులయ్య (శుభోదయం న్యూస్) : ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం నల్లమల అడవి ప్రాంతంలో నివసిస్తున్న గిరిజన గ్రామాలలో, చింతల ఆంధ్రప్రదేశ్ గిరిజన ఆశ్రమ పాఠశాలను చింతల గిరిజన హాస్టల్ వంటశాలను, గిరిజన గ్రామాల లో ఇంటింటికి తిరిగి జ్వరాలు( ఫీవర్) సర్వే సీజనల్ వ్యాధుల గురించి చెంచు గిరిజనులను జిల్లా మలేరియా అధికారి నారెడ్ల మధుసూదన్ రావు సోమవారము అడిగి తెలుసుకున్నారు. చింతల చిన్నారుట్ల గిరిజన గూడెంలలో ఇంటింటికి తిరిగి వారి సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు. చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చింతల గిరిజన గ్రామంలో జ్వరల వ్యాప్తి పై జిల్లామలేరియా అధికారి నారెడ్ల మధుసూదనరావు, చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్ యాగ్నిక్ తో కలసి చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని వివిధ పరికరాలను పరిశీలించారు. ప్యాషవ్ ఆక్టివ్ ఏఎన్ఎం ల ద్వారా ఆర్ డి టి కిట్టుద్వారా నమోదు అయిన వివరాలు ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులును అడిగి తెలుసుకొని, అనుమానితుల రక్త పూతలు బి ఎస్ రక్తపుతాలు ద్వారా నిర్ధారించాలని,ల్యాబ్ లొ పరీక్షలకు తగినంత( స్టైన్) ద్రావకం ఉండాలని సూచించారు. చింతల, ఏపీ టి డబ్ల్యూ హాస్టల్ ను సందర్శించి, పిల్లలు తినే ఆహారపదార్థాలను పరిశీలించి, విద్యార్థులను స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మెన్ ప్రకారం భోజనము పెడుతున్నారా, భోజనం బాగుందా లేదా అని, ఉపాధ్యాయులు సక్రమముగా పాఠాలు చెబుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వంటగధులు పరిశుభ్రంగా ఉంచాలని, బాత్రూములు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. తరగదిలో4 వ తరగతి పిల్లలతో రైమ్స్ పలికించి దోమల ద్వారా వచ్చే వ్యాధులగురించి అవగాహనా కల్పించారు, భోజనానికి ముందు చేతుల శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు. చిన్నారుట్ల చెంచుగూడెంలొ జ్వరాలు వివరాలు సేకరించి,అనుమానితులకు రక్తపుతలు సేకరించి ఆర్డిటి ద్వారా పరీక్షలు నిర్వహించి వెంటనే రిజల్ట్ తెలియజేయాలన్నారు. దసల వారీగా చిన్నారుట్ల నుండి వట్టపల్లి నల్గొండ జిల్లాకు వలస వెళ్లి సుగంద వేర్లు సేకరించి, ఈ ప్రాంతామునకు వచ్చుట ద్వారా అక్కడ గిరిజన ప్రాంతములో నివసించుట ద్వారా ఈ ప్రాంత ప్రజలు జ్వరాల బారినపడుతున్నారని,ఇక్కడ జరిగిన టిడిపి యాంటి లార్వ లను పరిశీలించి ఇష్యూ ఇండోర్ రెసిడ్యుఅల్ స్ప్రే పరిశీలించి, ఏ సిఎం 5% ఐ ఆర్ ఎస్ ఇండోర్ రెసిడ్యుఅల్ స్ప్రే (దోమలమందు) పిచికారీ ని పరిశీలించి, దోమల నివారణ కొరకు ప్రతి ఇంటిలో దోమల మందు పిచికారీ చేయించాలని, వైద్యాధికారులకు సూచించారు. ఆలా చేయించినట్ల అయితే పూర్తిగా దోమలు నివారణ జరుగుతుంది తెలియజేసినారు. సీజనల్ వ్యాధుల పట్ల గిరిజనులకు అవగాహన కల్పించారు. చిన్నారుల గిరిజన గూడెంలో ప్రతి ఇంటికి పరిసర ప్రాంతాలలో ఏ సీఎం ద్రావణాన్ని పిచికారి చేయించారు. ఈ కార్యక్రమం లొ సి హెచ్ ఓ పఠాన్ హబీబ్ ఖాన్, దోర్నాల సబ్ యూనిట్ అధికారి ఇన్చార్జి కందుల ఇజ్రాయెల్, ఎం పి హెచ్ ఏ (ఎం) జెడ్ వెంకటేశ్వరరెడ్డి, పంచాయితీ సెక్రటరీ రెడ్డి, చెంచు గిరిజనులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సన్మానం



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పిడుగురాళ్ల పట్టణం టిడిపి కార్యాలయము నందు 22వ వార్డు ఇంచార్జ్ పణితి కాంతారావు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పిల్లి చెన్నారావుని, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా ఎన్నికైన పాండురంగ శ్రీనుని .. గాంధీనగర్ యూత్ ఘనంగా దుశ్యాలవులతో సన్మానించి అభినందించడం జరిగింది.

# సాఫీగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

## -విద్యుత్ అధికారులు డుమ్మా

నల్లచెరువు, మండలం రిపోర్టర్ – మాలిక్ బాషా, సెప్టెంబర్ 15(శుభోదయం న్యూస్) : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రమణా రెడ్డి అధ్యక్షతన ఎంపిడిఓ రఘునాథ్ గుప్తా ఆధ్వర్యంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యుత్ అధికారులు ఎవరూ కూడా హాజరు కాకపోవడంపై మండల ఎంపీపీ అసహనం వ్యక్తం చేశారు. అనంతరం కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరై ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి,ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను సమగ్రంగా వివరించారు. వాటిపై కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులు తమ తమ పంచాయతీలలో గల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతన సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ రమణారెడ్డి అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా మండల వైద్యాధికారిణి అలేఖ్య మాట్లాడుతూ స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన మహిళల బలమైన కుటుంబ శిబిరాలు ఈనెల 17 నుండి అక్టోబర్ రెండు వరకు గ్రామస్థాయిలో నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామాలలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పశువైద్యాధికారి మల్లికార్జున మాట్లాడుతూ సబ్సిడీతో గొర్రెలు ఆవులు పెంపకం రుణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వెలుగు ఏపిఎం రమణప్ప మాట్లాడుతూ కొన్నిచోట్ల గ్రామాలలో తీసుకున్న రుణాలు చెల్లించడంలో సభ్యులు వెనకడుగు వేస్తున్నారని దీనికి గ్రామాలలోని ప్రజా ప్రతినిధులు



సహకరించాలని కోరారు. అనంతరం ఈ వో ఆర్ డి శకుంతల మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న పలు సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సర్పంచులు అన్ని శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి వ్యక్తిత్వం గల వ్యక్తి చల్లగుళ్ళ జగన్మోహన్ రావు (రాజా)



చాట్రాయి, మండల రిపోర్టర్ – చంద్రశేఖర్ (శుభోదయం న్యూస్):
ఏలూరు జిల్లా చాట్రాయి మండలం కొత్తగూడెం గ్రామంలో చాట్రాయి మండల పరిషత్ ఉపాధ్యక్షులు దివంగత చల్లగుళ్ళ జగన్మోహన్ రావు (రాజా) దశ దిశ కర్మకు పలువురు వైసీపీ నాయకులు హాజరై నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించి న సంతాప సభలో ఆయన మృతి పట్ల కొద్ది సేపు మౌనం పాటించా రు. ఈ సంతాప సభలో పాల్గొన్న దెందులూరు మాజీ శాసనసభ్యులు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ రాజా మంచి వ్యక్తిత్వం గల వ్యక్తిని ఆయన్ని కోల్పోవడం బాధాకరమని అన్నారు. మాజీ రాష్ట్రకోఆపరేటివ్ యూనియన్ బ్యాంక్ చైర్మన్ దేశిరెడ్డి రాఘ వరెడ్డి మాట్లాడుతూ రాజా గ్రామంలో ప్రజల మన్ననలు పొందిన మంచివ్యక్తిఅని వైఎస్ ఆర్సిపిపార్టీలోనూ చురుకైనపాత్రనిర్వహించారని గ్రామ సర్పంచిగా వైస్ ఎం పీ టీ సీ గా గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి సేసి సహకరించారని అలాంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకర మని, వారికుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూవైయస్సార్ పార్టీ ఎప్పు డూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుచ్చకాయల సుబ్బా రెడ్డి, వైసీపీ నాయకులు కారంగుల శ్రీనివాసరావు (వాసు), కొత్తగూడెం సర్పంచ్ చల్లగుళ్ళ వెంక టేశ్వరరావు, కృష్ణారావు పాలెం ఎంపీటీసీ చింత గుంట్ల వెంకటేశ్వరరావు, పర్వతాపురం సర్పంచ్ మిద్దెశివాజీ,సోమవారం సర్పంచ్ శోభన్ బాబు, పర్సా చెన్నారావు, వైసీపీ నాయకులు ఎంపీటీసీలుసర్పంచులు ప్రజలు పాల్గొన్నారు.




# తెలంగాణ గవర్నర్ చేతులమీదుగా... ఎంబీఏ గోల్డ్ మెడల్ అందుకున్న ధర్మాజీగూడెం వాసి..

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కందుల కేశవరావు కుమార్తె కందుల సౌజన్య, ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లో ఎంబీఏ పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాదించింది. ఈనెల 15 వ తేది సోమవారం, తెలంగాణా గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా గోల్డ్ మెడల్, మరియు ప్రశంసా పత్రం అందుకున్నారు. తమ కుమార్తె గోల్డ్ మెడల్ సాధించినందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని అలాగే ప్రతి ఒక్క విద్యార్థులు కష్టపడి చది వి ఉన్నత శిఖరాలు అధికమించాలని తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని కేశవరావు వారి కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు

# బిజెపి సేవా పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



నల్లచెరువు, మండలం రిపోర్టర్ – మాలిక్ బాషా, సెప్టెంబర్ 15(శుభోదయం న్యూస్) : ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 17 నుండి 15 రోజులపాటు జాతీయ స్థాయిలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా పక్షం అభియాన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల బిజెపి అధ్యక్షులు కమ్మల వేమ నారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం బిజెపి నాయకుల సమక్షంలో సేవా పక్షం కరపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ సేవా పక్వాడ్ కార్యక్రమం సమాజం పట్ల మన బాధ్యతను సేవా ఆవశ్యకతను తెలియజేయడంతో పాటు సామాజిక సేవ దృక్పథాన్ని పెంపొందించడంలో మార్గ నిర్దేశం చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా చెట్లు నాటే కార్యక్రమం, రక్తదాన శిబిరాలు, నిరుపేదలకు వికలాంగులకు సేవా కార్యక్రమాలు వంటివి నిర్వహించడం జరుగుతుందన్నారు. బిజెపి ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాల్లో విద్యార్థులు,యువత, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇన్చార్జి కసెట్టి రామ్మోహన్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డి.రఘునాథ్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కేసి వెంకటనారాయణ,మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్,బిజెపి జిల్లా మాజీ కార్యవర్గ సభ్యుడు వై రఘునాథ్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సమీవుల్లా,ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్ నాయక్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు శంకర, మండల ఉపాధ్యక్షుడు శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వానికి రిపోర్ట్ చేస్తా

## -చాట్రాయి విఓబి శివ శంకర్



చాట్రాయి, మండల – రిపోర్టర్ చంద్రశేఖర్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చాట్రాయి మండలంలోని పోలవరం గ్రామంలో శివశంకర్ ఫెస్టిసైడ్స్ మరియు సీడ్స్ షాపు నుండి బిఎల్ 1100 వరి విత్తనాలు కొనుగోలు చేసి పండించిన రైతులకు 130 నుండి 140 రోజులకు వరి రకము ఈయనవలసి ఉండగా ముందుగానే ఈనడం వలన వరి క్షేత్రాలను చాట్రాయి వ్యవసాయ శాఖ అధికారి బి శివశంకర్ సోమవారం పరిశీలిం చడం జరిగింది. ఈ విత్తనాలు ధాన్య లక్ష్మీ సీడ్స్ పెనుగొండ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా నుండి కొనుగోలు చేయ బడిం దని, వరి పొలాలను సందర్శించగా పి ఎల్ 1100 వరి రకములో ఎన్ టి యు 1156 రకము విత్తనము కలిసి ఉన్నదని రైతులు తెలి పారని అన్నారు. సదరు పిఎల్ 1100 రకమును 20 ఎకరాల్లో రైతులు సాగు చేశారనీ, రైతుల కు కంపెనీ వారితో క్షేత్ర సందర్శన చేసి పూర్తి వివరాలను సేకరించి తగు నష్టపరిహారము అందించేలా నివేదికను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేస్తామని చాట్రాయి వ్యవ సాయా ధికారి (వీఓ ) బి శివ శంకర్ పత్రికా ప్రకటన లో తెలిపారు.

# లంబాడా రిజర్వేషన్ల జోలికి వస్తే ఖబర్దార్

## -పోచారం శ్రీనివాస్ జాదవ్



జుక్కల్ ఆర్ సి ప్రతినిధి – సయ్యద్ అతిక్:సెప్టెంబర్ 15 (శుభోదయం న్యూస్):
కామారెడ్డి జిల్లా బంజారాల రిజర్వేషన్ ల జోలికి ఎవరైనా వస్తే ఖబర్దార్ అని కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల పోచారం గ్రామ యువ నాయకుడు పోచారం శ్రీనివాస్ జాదవ్ హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కొంతమంది ఆదివాసి నాయకులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం సరికాదని అన్నారు కుహాన రాజకీయ నాయకులు స్వలాభం కోసం గిరిజనుల మధ్య తగాదాలు పెట్టొద్దని సూచించారు బంజారా నాయకుల మీద చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలన్నారు బంజారాలో ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ఖబర్దార్.... బంజారాల ఐక్యతను నిర్వీర్యం చేయడానికి ఎవరైనా కుట్రలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని ఘాటుగా హెచ్చరించారు.

# జర్నలిస్టులకు పలు సూచనలు చేసిన....
# ఏపీఐజేఏ రాష్ట్ర అధ్యక్షులు యం.రాజా

పల్నాడు జిల్లా, (శుభోదయం న్యూస్): పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యం.రాజా పలు సూచనలు చేశారు పాత్రికేయులు వృత్తిగతంగా ఎలా వ్యవహరించాలో జర్నలిజంలో చాలా ఏళ్లుగా కొన్ని సూత్రీకరణలు, ప్రమాణాలు ఉన్నాయి. సంఘటనలకు, పరిణామాలకు సంబంధించి పాత్రికేయులు సాక్షులుగా, పరిశీలకులుగా మాత్రమే ఉండాలని, తొణకని తటస్థతతో వాటిని రిపోర్టు చేయాలని చెబుతారు.జర్నలిస్టులు ప్రజా బాహుళ్యంలో భాగమైనప్పటికీ, వారికి విశ్వాసాలు, అభిప్రాయాలు, సిద్ధాంతాలు ఉన్నప్పటికీ అవి వ్యక్తిగతం మాత్రమే కావాలనే

వాదన ఉంది. ముఖ్యంగా రాజకీయాలు, కులమతాలు, ప్రాంతీయతల పరంగా జర్నలిస్టులు తమ వ్యక్తిగత అభిప్రాయాలను, భావజాలాలను మానసికంగా తమకే పరిమితం చేసుకోవాలని, వాటిని బహిరంగంగా వ్యక్తం చేయకూడదని, రాతల్లో చూపకూడదని, భౌతిక కార్యాచరణలో పాలుపంచుకోకూడదనే పద్ధతులూ ఉన్నాయి. విధి నిర్వహణలో పాత్రికేయుడు ఔట్సైడర్గా, స్వతంత్రమైన వ్యక్తిగా ఉండాలని, చూసింది చూసినట్టుగా పత్రికా రచన చేయాలని చెబుతారు. సంఘటనలు, పరిణామాల్లో సగటు వ్యక్తి వలె 'ఇన్వాల్వ్' అయితే, పాత్రికేయ విధి నిర్వహణలో ప్రొఫెషనాలిటీ కొరవడుతుందనే భావజాలం కూడా ప్రచారంలో ఉంది. 1993లో న్యూయార్క్ టైమ్స్ ఫొటోగ్రాఫర్ కెవిన్ కార్టర్ సూడాన్లో కరువు విలయతాండవం చేస్తున్న సందర్భంలో చిక్కి శల్యమైన ఓ బాలిక ఆహారం కోసం ఎదురుచూస్తుండగా, ఆమె పక్కనే ఓ రాబందు కాచుకొని ఉన్న దృశ్యాన్ని కెమెరాలో బంధించాడు. ఈ చిత్రాన్ని 'ది వల్చర్ అండ్ ఎ లిటిల్ గర్ల్' అనే శీర్షికతో న్యూయార్క్ టైమ్స్ పత్రిక తన మొదటి పేజీలో ప్రచురించింది. ఈ ఒక్క ఫోటో సూడాన్లోని కరువు తీవ్రతను యావత్ ప్రపంచానికి కళ్లకు కట్టింది. 1994లో ఈ ఫొటో ప్రపంచ ప్రఖ్యాత పులిట్జర్ ప్రైజ్ను గెలుచుకుంది.

అయితే ఈ ఫోటో ఎంత ఆదరణ పొందిందో, అంత వివాదాస్పదమూ అయింది. అత్యంత హృదయవిదారక పరిస్థితుల్లో మరణం అంచున ఉన్న బాలిక పట్ల ఒక మనిషిగా స్పందించకుండా రకరకాల యాంగిల్స్ ఫొటోలు తీసుకుంటూ గడపడం. మానవత్వమేనా? అనే ప్రశ్నలు అప్పట్లో వ్యక్తమయ్యాయి.

అక్కడ రాబందులు రెండు ఉన్నాయని, ఒకటి ఫొటోలో కనిపిస్తున్నది. అయితే, మరొకటి ఫొటోగ్రాఫర్ రూపంలో ఉందనే విమర్శలు వచ్చాయి. దీంతో తీవ్రంగా కలత చెందిన కెవిన్ పులిట్జర్ అవార్డు అందుకున్న మూడు నెలలకే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ పరిణామం జర్నలిస్టుల ప్రొఫెషనాలిటీ, పర్సనాలిటీల మధ్య ఉండే సన్నని విభజన రేఖపై తీవ్ర చర్చకు దారి తీసింది. జర్నలిస్టులూ మనుషుల్లో భాగమేనని, వారికీ




భావజాలాలు, అభిప్రాయాలు ఉంటాయని, వాటిని వ్యక్తపరచడంపై పరిమితులు విధించడమంటే వారి స్వేచ్ఛను హరించడమేనని, స్వేచ్ఛ లేనిచోట సృజన వికాసం పొందలేదనే వాదనలు వెలువడ్డాయి.

ప్రజల పక్షాన తమ అభిప్రాయాలను చాటుకుంటూనే విధి నిర్వహణ చేయవచ్చనే కొత్త సూత్రీకరణలూ వచ్చాయి. ఈ మార్పు వల్లే కాబోలు ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది జర్నలిస్టులు ప్రజల పట్ల, తమ ప్రాంతం పట్ల, తమ దేశం పట్ల వకాల్తా పుచ్చుకొని ప్రెస్మీట్లలో పాలకులతో వాగ్వాదాలకు, ఘర్షణలకు దిగిన దృశ్యాలుఆవిష్కారమయ్యాయి.

# వికలాంగులకు, చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలి
## -రేగొండ మండలం తాహసిల్దార్ కార్యాలయం ముట్టడి

రేగొండ, మండల రిపోర్టర్ – మంతెన సురేష్ (శుభోదయం న్యూస్):

రేగొండ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ వీహెచ్పీఎస్, సి పి హెచ్ పి ఎస్, నాయకులు.మడిపల్లి శ్యాం బాబు మాదిగ MRPS MSP జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జికాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000/- మరియు చేయుత పెన్షన్ దారులకు 4000/- వెంటనే పెన్షన్ పెంచాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జీ మడి పెల్లి శ్యాంబాబు మాదిగ డిమాండ్ చేశారుఈ ధర్నా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రేగొండ మండల ఇన్చార్జి దోర్నాల రాజేందర్ మాదిగ ఆధ్వర్యంలో %వీ=ూ% ముట్టడి నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి



విహెచ్పిఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శాంబాబు హాజరై మాట్లాడుతూవికలాంగులకు మరియు వృద్ధులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు,చేనేత కార్మికులకు,బీడీ,గీత కార్మికులకు మరియు కండరాల క్షీణత 15000/- పెన్షన్ పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 4000 /-నుండి6000,/-మరియు చేయూత పెన్షన్ దారులకు 2000/- నుండి 4000 /-ఇస్తానని ఎన్నికలో హామీ ఇచ్చి ఇప్పటికి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం లోకి వచ్చి 21 నెలలు గడిచిపోయిన ఇప్పటివరకు వారికి పెన్షన్ పెంచలేదని విమర్శించారు.పెన్షన్ పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగ ఈ రోజు వికలాంగుల హక్కుల పోరాట సమితి (%ఎన్రూూ%) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (%వీౖూూ%) ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ముందు పెన్షన్ దారులతో మహాధర్న నిర్వహించడం జరిగింది.తదనంతరం రేగొండ మండల తహశీల్దార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెన్షన్ పెంచాలని అనేక రకాలుగా పోరాటం చేస్తూనే ఉన్నాము.పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలని తమరు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని మండల తహసీల్దార్ కు విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులు మంద కిరణ్ మాదిగ రేగొండ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు చావటి సంతోషి మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి రేగొండ మండల నాయకులు గడ్డం రమేష్ రేగొండ మండల వికలాంగుల నాయకురాలు ఎడ్ల విజయలక్ష్మి మత్స్య శివ గౌడు,వితంతువులు తిప్పారపు, రవళి ,పసుల సరిత, గుండెబోయిన రాజయ్య, అల్లే రజిత, వికలాంగురాలు సామర్ల నరసయ్య, గుర్రం కొమురయ్య, చావటి భద్రయ్య, మోరే బిక్షపతి, మోరే సారయ్య, 200 మంది వృద్ధులు వితంతువులు వికలాంగులు మరియు నూతన పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు బందోబస్తులో యూరియా...



రేగొండ, మండలం రిపోర్టర్ – మంతెన సురేష్ (శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రంలో గత కొన్ని రోజుల నుండి యూరియా బస్తాలు దొరకక నానా ఇబ్బందులు పడుతున్న రైతన్న గోసలు ఎవరు పట్టించుకోవట్లేదు అని విలపిస్తున్నారు రైతన్న లేనిది రాజ్యం లేదని పేరుకే చెప్తున్నారు తప్ప రైతన్న గోస ఉసురు తగిలి పోతారు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం లేచి ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ జిరాక్స్ పట్టుకొని వాటిని జమ చేసి అధికారులకు ఇస్తే నేల కొట్టారని రైతులు చెప్తున్నారు ఉదయం 3గంటలకు వచ్చి యూరియా బస్తాల కోసం పడికపులు కాస్తు లైన్లో నిలబడిన ప్రయోజనం లేదు ఎందుకంటే ప్రతి ఒక్క కుటుంబంలో వ్యవసాయం లేక లేదు300, 400 బస్తాలకు 3000, 4000 మంది ఉన్నారు ఈ 300 బస్తాలు ఎవరికి సరిపోతాయని రైతన్నలు వాపోతున్నారు ఇప్పుడేగైనా ప్రభుత్వం చొరవ తీసుకొని యూరియా బస్తాలు రైతన్నలకు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని మరియు అధికారులని రైతన్నలు వేడుకుంటున్నారు

# సింగరేణి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసన్నకుమార్ కు సన్మానం

రామగుండం మండలం, రిపోర్టర్ – (శుభోదయం న్యూస్): ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సింగరేణి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్, పి, ప్రసన్నకుమార్ కు ఘన సన్మానం జరిగింది, డివై సీఎంగా ఇటీవలే పదోన్నతి పొందిన డాక్టర్, ప్రసన్నకుమార్ గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో బాధ్యతలు స్వీకరించడంతో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్ చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు, బొకే అందించి శాలువలతో ఘనంగా సన్మానించారు, పదోన్నతి పొందినందుకు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ నాయకులు, పానుగంటి రాజలింగం, కొంకటి వెంకటేష్, కొంకటి సిద్ధార్థ, ఆలయ ఫౌండేషన్ సభ్యులు మూగల మహేష్, రామంచ తిరుపతి, మూగల,మహేష్, కొలుగూరి వెంకటేష్,పోగుల శేఖర్ తదితరులు ఉన్నారు.



# గురజాల ఎమ్మెల్యే శ్రీ యరపతినేని శ్రీనివాసరావు షెడ్యూల్



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): మంగళవారం సాయంత్రం 04:30 గంటలకు పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగు కావున ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ లోని తెలుగుదేశం, జనసేన మరియు బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరు పాల్గొన్నవలసిదిగా కోరారు.

# లంబాడా రిజర్వేషన్ల జోలికి వస్తే ఖబర్దార్
## - సావర్గావ్ మాజీ సర్పంచ్ పవర్ కిషన్

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్:సెప్టెంబర్ 15 (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బంజారాల రిజర్వేషన్ ల జోలికి ఎవరైనా వస్తే ఖబర్దార్ అని కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం సావర్గావ్ మాజీ సర్పంచ్ పవర్ కిషన్ హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కొంతమంది ఆదివాసి నాయకులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం సరికాదని అన్నారు కుహన రాజకీయ నాయకులు స్వలాభం కోసం గిరిజనుల మధ్య తగాదాలు పెట్టొద్దని సూచించారు బంజారా నాయకుల మీద చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలన్నారు బంజారాలో ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ఖబర్దార్.... బంజారాల ఐక్యతను నిర్వీర్యం చేయడానికి ఎవరైనా కుట్రలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని ఘాటుగా హెచ్చరించారు.



# విద్యార్థులని అడుక్కునే పరిస్థితి తీసుకొచ్చిన ప్రభుత్వం..
## -ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య..

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ అనేకసార్లు ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రభుత్వాన్ని నిద్రలేపే ప్రయత్నం చేసినప్పటికీ ఈ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫ్లీజ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా దున్నపోతు మీద వాన పడ్డట్టు వ్యవహరిస్తాఉన్నది ఈరోజు స్వయంగా కళాశాల యాజమాన్యాలే బందుకు పిలుపునిచ్చే దౌర్భాగ్యమైన పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నది తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసినందు వల్లనే అధికారాన్ని కోల్పోయారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి ఈ ప్రభుత్వం కూడా ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కనీసం విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రి నియమించకుండా, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యా అందకుండా కుట్ర చేస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని, పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేవిధంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల రానున్న రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమాన్ని రూపొందించి అర్ధాంతరంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించే పరిస్థితి తీసుకురావాల్సి వస్తది అని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ భాను ప్రసాద్, జోనల్ ఇంచార్జ్ అనీష్, నగర ఉపాధ్యక్షులు లోకేష్, కార్యవర్గ సభ్యులు సాయి పాల్గొన్నారు.




# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం దామరంచ గ్రామ శివారులో గల మంజీర నది పరివాహక ప్రాంతంలో ఒక గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయినట్టు స్థానిక పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే సుమారు 35 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయసులో గల నలుపు రంగు దుస్తువులు ధరించి 5.4 ఎత్తు ఉంది ఎడమ చేతిపై లింగమ్మ అని పచ్చబొట్టు రాసి ఉన్నట్టు ఎడమ చేతి బొటన వేలుపైన మూడు పచ్చబొట్టు గీతాలు ఉన్నట్టు స్థానిక పోలీసులు తెలిపారు. ఇట్టి మృతదేహనీ గుర్తుపట్టినట్టయితే బీర్కూర్ పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించవలసిందిగా తెలిపారు. ఫోన్ నంబర్ల 8712686173 – 8712506869.



# రిజర్వేషన్లను తాకితే లంబాడీల సత్తా చూపిస్తాం
## – పోచారం శ్రీనివాస్ జాదవ్

బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కొంతమంది ఆదివాసి నాయకులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం సరికాదని కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల పోచారం గ్రామ యువ నాయకుడు పోచారం శ్రీనివాస్ జాదవ్ తెలిపారు సోమవారం ఆయన మాట్లాడుతూ గిరిజనుల మధ్య తగాదాలు పెట్టి దుష్ప్రచారం చెయ్యవద్దని హెచ్చరించారు లంబాడీలు ఐక్యంగా హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు



# ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ పాలన హిట్లర్ పాలనను తలపిస్తోంది

## -రామగుండం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్

రామగుండం మండలం రిపోర్టర్ – (శుభోదయం న్యూస్): రామగుండంలో ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ఓ నియంత లాగా వ్యవహరిస్తున్నాడు. ఎమ్మెల్యే చేస్తున్న పాలన హిట్లర్ పాలన తరహాలో సాగుతుందని, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం అడిగితే కుల్చివేతలు, కమీషన్ల కోసమే కట్టాడాల నిర్మాణాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ నియంత నియంతృత్వ ధోరణి అద్దం పడుతుందన్నారు. లక్ష్మీ నగర్ లో వ్యాపారస్తులు బెదిరింపులకు గురి చేస్తూ బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన రామగుండం పారిశ్రామిక ప్రాంత బంద్ ను విఫలం చేసేందుకు కుట్రలు చేశారని ఆరోపించారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి పేరిట చిరు వ్యాపారస్తుల దుకాణాలలో కూల్చి వేస్తూ వారి జీవితాలను రోడ్డుపై పడవేశారని అన్నారు. కూల్చివేతలు ఎందుకు చేస్తున్నారో, దుకాణం దారులకు ఎలాంటి ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా కుల్చివేతలు చేస్తున్నరన్నారు. రోడ్డు వెడల్పు కోసం చేపడుతున్న ప్రణాళికలు ఇక్కడి ప్రజలకు వివరించాల్సిన అవసరం ప్రజాప్రతినిధి ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన బంద్ కు సహకరించవద్దని లక్ష్మీ నగర్ వ్యాపారస్తులు బందులో పాల్గొంటే మరో ఐదు సీట్లు భవనాలను తొలగిస్తామని చెప్పి బెదిరింపులకు పాల్పడ్డారని చెప్పారు. రామగుండం లో హిట్లర్ తరహా పాలన చేస్తున్న ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ప్రజల నుంచి తిరుగుబాటు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని గాంధీనగర్ లక్ష్మినగర్ , ఎన్టీపీసీలో కుల్చివేసినా దుకాణ దారులకు నష్టపరిహారం చెల్లించాలని వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని డిమాండ్ చేసారు. బి.ఆర్.ఎస్ పార్టీ చిరు వ్యాపారులు పట్ల పోరాడుతుందని వారికి అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు



గోపు అయులయ్య యాదవ్ మాజీ కార్పోరేటర్లు గాధం విజయ, కల్వచర్ల కృష్ణవేణీ, బాదె అంజలి, నాయకులు బోడ్డు రవీందర్, బోడ్డుపల్లి శ్రీనివాస్, ఆర్శనపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, నూతి తిరుపతి, మేతుకు దేవరాజ్, సట్టు శ్రీనివాస్, ముద్దసాని సంధ్యా రెడ్డి, బుర్ర వెంకటేష్, వెంకటస్వామి, ఇరుగురాళ్ల శ్రావన్, రాజ్ కుమార్, చింటూ కిరన్ జీ, రామారాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ జి 2 ఏరియా సింగరేణి స్కూల్లో సీబిఎస్ఈ విధానాన్ని తీవ్రంగా ఖండించిన హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గోశిక అశోక్



రామగుండం మండలం, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): హెచ్ ఎం ఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గోశిక అశోక్ ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు ఆర్ జి టు ఏరియా లో సింగరేణి సి బి ఎస్ సి స్కూల్ పెట్టడం వలన సింగరేణి కార్మికుల పిల్లలకి మంచి జరిగినది కానీ స్కూల్లో సరియైన వసతులు లేక పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు దాంట్లో ప్రధానమైన సమస్య స్కూల్ టీచర్స్ సరిపడ లేకపోవడం పిల్లలకి సరిపడ క్లాస్రూమ్స్ లేకపోవడం మరియు బస్సు సౌకర్యం లేకపోవడం ఇంకా కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి ఇన్ని సమస్యలు ఉన్న మేనేజ్మెంట్ కి పేరెంట్స్ కంప్లైంట్ చేసిన పట్టించు కోవడం లేదు మరియు ఏరియా జనరల్ మేనేజర్లకి మెమోరండం ఇచ్చిన పట్టించుకోకపోవడం లేదు. మన ఏరియాలో ఉన్న స్కూళ్లకి మన సింగరేణి స్కూల్లకి మన పిల్లలు చదువుకునే స్కూల్ కి సరిగా వసతులు లేవు అని చెప్పినా మేనేజ్మెంట్ పట్టించుకోవడం లేదు. కానీ గవర్నమెంట్ స్కూల్ కి మాత్రం మన డబ్బులు ఫండింగా ఇస్తున్నారు ఇది ఎంతవరకు సమంజసం ముందు మన స్కూళ్ళని అభివృద్ధి చేసి మన పిల్లలకి బంగారు భవిష్యత్తును ఇవ్వండి తరవాత వేరే స్కూల్స్ కి మన డబ్బులు ఫండింగా ఇవ్వండి ముందు మన సమస్యలు తీర్చండి. లేదంటే దీన్ని హెచ్ఎంఎస్ తరపున మేనేజ్ మెంట్ పై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుంది.

# ఘనంగా విశ్వేశ్వరయ్య జయంతి...

## - గద్వాల జిల్లా కేంద్రంలోని విశ్వేశ్వర య్య స్కూల్లో

గద్వాల్, జిల్లా ప్రతినిధి –రమేష్ (శుభోదయం న్యూస్) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని విశ్వేశ్వరయ్య మెమోరియల్ హై స్కూల్ నందు సోమవారం నాడు భారత రత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి జయంతి వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సాయిబాబా, మరియు విద్యా కమిటీ వారు, పాఠశాలలో విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూల మాలలు మరియు పూజా కార్యక్రమం నిర్వహించారు. విశ్వేశ్వరయ్య ఇంజనీరుగా భారతదేశానికి చేసిన విశిష్ట సేవలను ఆయన ముందుచూపుతో ఆలోచించిన ప్రాజెక్టులు నిర్మించిన ఏ విధంగా దేశానికి నీటి వసతులు కల్పిస్తున్నాయో వారు దేశానికి చేసిన నిస్వార్థమైన సేవను కొనియాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తులో క్రమశిక్షణ పట్టుదల సమయపాలన పాటిస్తూ.. తాము ఎంచుకున్న రంగంలో ఉన్నతమైన స్థితికి చేరుకొనుటకు ఇలాంటి వారిని ఆదర్శంగా



తీసుకోవాలని తమ ప్రసంగంలో అఖిలసించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గౌరవ అతిథులు పాఠశాల విద్య కమిటీ చేతుల మీదుగా.. బహుమతుల ప్రధాన ఉత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గద్వాల న్యూ.. గంజ్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్. మహేశ్వర్ రెడ్డి, మరియు గంజ్ కమిటీ సభ్యులు విద్యా కమిటీ వైస్ చైర్మన్ బి..



జయ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి జి.విజయ మోహన్, కోశాధికారి తారనాథ్ , డైరెక్టర్ వి. నరసింహు లు , కె. రాములు , ఎన్.భాస్కర్ , ఎన్.రామాంజనేయులు , మరియు పాఠశాల ప్రిన్సిపల్, శ్రీమతి భారతి ఫడ్నిస్ ప్రధానోపాధ్యాయులు, ఈ.కిషోర్ కుమార్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పత్తి పొలాలలో పర్యటించిన మండల విద్యాశాఖ అధికారి





గద్వాల్, జిల్లా ప్రతినిధి –రమేష్ (శుభోదయం న్యూస్) : కేటిదొడ్డి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు మండల పరిధిలోని తూర్పుతాండ, వాగుతాండ, గువ్వలదిన్నె పాఠశాలలను సోమవారం సందర్శించారు. బడికిరాని పిల్లల వివరాలు సేకరించి, పొలాల దగ్గరకు వెళ్లి తల్లిదండ్రులను విద్య ప్రాముఖ్యత గురించి మోటివేషన్ చేసి డ్రాప్ అవుట్ అయిన నందిన్నె ఉన్నత పాఠశాల విద్యార్థులను తిరిగి పాఠశాలకు పంపిచాలని అదే విదంగా విద్యార్థులను ఎవరిని కూడా పత్తి పొలాలకు తీసుకుపో రాదని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు పంపిస్తే వాళ్ళు చదువుకొని గొప్ప మేధావులు అవుతారని ఒక ఉన్నత శిఖరాలకు చేరుతారని గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని వస్తారని తల్లిదండ్రులకు ఈ సందర్భంగా సూచించారు అదే విదంగా ఎవరైనా పిల్లలను పత్తి పొలాలకు తీసుకొనిపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఎందుకు పిల్లల భవిష్యత్తుని ఇలా పాడు చేస్తున్నారని ఆయన అన్నారు వాళ్లు చదువుకుంటే మీకే మంచి పేరు వస్తుంది కదా అని తల్లిదండ్రులకు ఈ సందర్భంగా సూచన చేశారు అదేవిధంగా ముఖ్యంగా ఆడపిల్లలను ఏ తల్లిదండ్రులు కూడా ఆ ఆడపిల్లలను పొలాలకు తీసుకుపోకూడదని విజ్ఞప్తి చేశారు వాళ్లు చదువుకుంటే సమాజంలో మంచి పేరు వస్తుందని అన్నారు..కార్యక్రమంలో సీ ఆర్ పి యుగంధర్, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు.!!

# ఘనంగా శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు

## గణనివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్

పటాన్చెరు : (శుభోదయం న్యూస్): ఇంజినీర్ల దే సందర్భంగా, యువజన సేవ సమితి ఆధ్వర్యంలో భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ నాయకులు మరియు ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశ అభివృద్ధిలో, ముఖ్యంగా సాగునీటి మరియు తాగు నీటి ప్రాజెక్టుల ద్వారా నవభారత నిర్మాణానికి చేసిన అసామాన్య సేవలు మరువలేనివని గుర్తుచేశారు. ఇంజినీర్ల దినోత్సవం ఈ మహానుభావుడి సేవలను స్మరించడమే కాక, యువతలో సాంకేతిక విజ్ఞానాన్ని



ప్రేరేపించడంలో కీలకమైన దినంగా నిలబడతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్, రుద్రారం శంకర్,యువజన సేవ సమితి అధ్యక్షులు బొడ్డుగారి విజయ్, వంగరి అశోక్, రఘు,షణ్ముక్, సతీష్, విజయ్ గౌడ్, సత్యనారాయణ, సంతోష్, అనిల్, వెంకటేష్ గౌడ్, నిరంజన్, అజ్మత్,అఫ్జల్ ఎండిఆర్ యువసేన సభ్యులు మరియు యువజన సేవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యాత్రదానం పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు : (శుభోదయం న్యూస్) నిరుపేదలకు, అనాథలకు, నిరాశ్రయుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించిన యాత్ర దానం పోస్టర్ ను పటాన్చెరు ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి ఆవిష్కరించారు. సోమవారం పటాన్చెరు లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఆధ్వర్యంలో పర్యాటక ప్రాంతాలు, పుణ్యక్షేత్రాలకు వెళ్లాలని ఉన్న ఆర్థిక స్తోమత లేని అనాథలు, నిరాశ్రయులు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను పంపించేలా ఎవరైనా దాతలు ముందుకు వస్తే యాత్ర దానం కార్యక్రమం ద్వారా బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్టీసీ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, నిరాశ్రయులను సైతం వివిధ పుణ్యక్షేత్రాలకు పంపించేందుకు సొంత నిధులు ఖర్చు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. త్వరలోనే ఇందుకు సంబంధించి వివరాలు అందిస్తామని అధికారులకు తెలిపారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమాలకు కార్పొరేట్ సంస్థలు, దాతలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఇఎల్ డిపో మేనేజర్ సుధా, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ఆధ్వర్యంలో గ్రేడింగ్ టెస్ట్

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్ ):పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ని శ్రీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జపాన్ షిటోరియో కరాటే స్కూల్ తెలంగాణ స్టేట్ చీఫ్, బెల్ట్ ఎగ్జామినర్ కరాటే శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు 65 మంది విద్యార్థిని, విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జపాన్ శీటోరియో తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తగరపు శంకర్, కాంగ్రెస్ పార్టీ నగర్ బీసీసీఎల్ అధ్యక్షుడు గట్ల రమేష్, మాజీ కార్పొరేటర్, ముస్తఫా విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కరాటే విద్యార్థులు నాంచాక్, స్టిక్, కటాస్, కుమితి విన్యాసాలను చూశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ముఖ్యంగా కరాటే ఆడపిల్లలకు అవసరమని ధైర్యంగా నిలబడడానికి ,ఎదుర్కోవడానికి కరాటే తోడ్పడుతుందని వారు అన్నారు . కరాటే నేర్చుకోవడానికి పిల్లలను ఎంకరేజ్ చేస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. అలాగే ఏడవ తేదీన కరాటే ఎస్ జి ఎఫ్ డిస్టిక్ సెలక్షన్స్ లో 19 విద్యార్థిని విద్యార్థులు ఉమ్మడి జిల్లాకు సెలక్షన్ అయిన విద్యార్థిని, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ గ్రేడింగ్ టెస్ట్ లో హేమలత మాజీ బ్లాక్ బెల్ట్ 3వ డాన్ సాధించగా ఎం కార్తికేయన్, బి సహస్ర, కీర్తి మహజి, ఈ సాయి కీర్తన, శ్రీ రాజ్, మోరియా, పి శాన్వి , ఏ ఆశ్రిత , సాత్విక్ బ్లాక్ బెల్ట్ సాధించారు, ఈ కార్యక్రమంలో జపాన్ సిటోరియో కరాటే స్కూల్ తెలంగాణ స్టేట్ సెక్రటరీ ఏం రమేష్, ట్రెజరర్ శ్రీనివాస్ యాదవ్, మరియు సీనియర్ ఇన్స్ట్రక్టర్స్ ఎస్ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, రోహిత్ కుమార్, సృష్టి, శైలజ, సంజన, అభిజ్ఞ, శుభశ్రీ, ముక్తిశ్రీ, సునీహ సుల్తానా, పవన్ కుమార్, సుహాన్, పాల్గొన్నారు




# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చెట్లు నాటిన లయన్స్ క్లబ్ సభ్యులు

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 15:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సోమవారం నాడు రామాయంపేట లయన్స్ క్లబ్,స్నేహబంధు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు భాజా గురవయ్య అధ్యక్షతన జరిగిన ఈ హరితహారం కార్యక్రమంలో భాగంగా హెల్త్ సెంటర్ ప్రాంగణంలో పచ్చని చెట్లను నాటడమే కాకుండా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు అవసరమైన సీలింగ్ ఫ్యాన్లను బజా గురవయ్య అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు వైద్య సిబ్బంది లయన్స్ క్లబ్ చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు దామోదర్ రావు,సతీష్ రావు,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బిజెపి

## వై. యాకయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి



గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్):సిపిఎం పార్టీ గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విలీనం వాస్తవాలు వక్రీకరణలు అనే బుక్ లెట్ ను గోదావరిఖని పార్టీ కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వై.యాకయ్య హాజరై మాట్లాడుతూ దేశంలో బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలను వాస్తవాల నుండి దూరం చేసే విధానాలను ముందుకు తీసుకు వస్తుందని అన్నారు. అందులో భాగంగానే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించేందుకు రజాకార్ చిత్రాన్ని నిర్మించి ప్రజలకు హిందువులకు ముస్లింల మీద వ్యతిరేకత పెరిగే విధంగా బిజెపి, ఆర్ఎస్ఎస్ కుట్ర పన్నిందని అన్నారు. సెప్టెంబర్ 17 ప్రాధాన్యతను వక్రీకరించి ముస్లింల నుంచి హిందువుల విమోచనగా బిజెపి, ఆర్ఎస్ఎస్ దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. అంతే కాకుండా కాశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ లాంటి చిత్రాలను కూడా దేశవ్యాప్తంగా విడుదల చేయడం జరిగింది.ఇది ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగమని అన్నారు.వాస్తవానికి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమికోసం, గుత్తి కోసం, పేదవాడి విముక్తి కోసం జరిగిన పోరాటం అని అన్నారు. ఇది హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటం కాదు అని ప్రజలు ఈ నిజాన్ని తెలుసు కోవాలని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరుగుతున్న కాలంలో 4000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు యూనియన్ సైన్యాలకు నిజాం నిరంకుశ దుశ్చర్యలవల్ల చనిపోవడం జరిగిందని అన్నారు. అందులో ఒక్కరు కూడా బిజెపి, ఆర్ఎస్ఎస్ కార్యకర్త లేరు అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొనని బిజెపి ఆర్ఎస్ఎస్ లకు ఆ పోరాటం గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. ఇప్పటికైనా ఆర్ఎస్ఎస్, బిజెపి వాళ్లు చేస్తున్న కుట్రలను చేస్తూ ప్రజల మధ్య చీలికలను తీసుకు వస్తున్నారని దీన్ని ప్రజలందరూ గమనించి ఆర్ఎస్ఎస్, బిజెపి లకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ సందర్భంలో ప్రజలకు నిజా నిజాలు తెలియజేయడానికి సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన గోదావరిఖనిలోని పార్టీ కార్యాలయంలో సాయంత్రం నాలుగు గంటలకు తెలంగాణ విలీనం వాస్తవాలు –వక్రీకరణాలు అంశం మీద సదస్సును నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జి.నాగయ్య హాజరవుతున్నారని,సదస్సును జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, సిపిఎం గోదావరిఖని పట్టణ కార్యదర్శి ఏ.మహేశ్వరి, నాయకులు నెర్వట్ల నరసయ్య, గొట్టే తిరుపతి, మండల రాజయ్య, ఉడ్నాల తిరుపతి, పరుశ రాములు తదితరులు పాల్గొన్నారు






# నూతన విద్యా విధానం రద్దు కై పోరాడుదాం

### -తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి

### -జిల్లాల ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి

గోదావరిఖని టౌన్ రిపోర్టర్– (శుభోదయం న్యూస్):
గోదావరిఖని శ్రామిక భవన్లో ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు ప్రారంభించు కోవడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో విద్యార్థులకు మతోన్మాదాన్ని నేర్పుతుందని అన్నారు విద్యను ప్రైవేటీకరణ చేయడం కోసం ప్రైవేట్ విదేశీ పెట్టుబడిదారులకు ఎర్ర తివాచ్చు పరుస్తుందని అన్నారు. విద్యను అమ్ముడు సర్కుల చూస్తుందని అన్నారు ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కావస్తున్నా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం వలన విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. గత ప్రభుత్వం లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులను పట్టించు కోవడంలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎనిమిది వేల కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్ షిప్ ఈజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులతో విద్యార్థుల భవిష్యత్తుతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటలాడుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గా డిమాండ్ చేశారు.లేని యెడల రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కార్యదర్శులు వేల్పుల కుమారస్వామి, ఎస్.సంపత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ కుమార్, అరవింద్ నాయకులు రాజు, సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీవారి సొమ్ము ను వాడుకుంటున్నారు అంటూ ఆరోపణ




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ శివారులోని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారి సొమ్ము సుమారు 30 లక్షల రూపాయలు ఓ బడా నాయకుడు వాడుకున్నాడు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొరిమే రఘు ఆరోపించారు.బీర్కూర్ మండలంలో తెలంగాణ తిరుమల దేవస్థానంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువై భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్నాడు. బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి దేవస్థానం అభివృద్ధి కి నిరంతరం కృషి చేసి ఆలయ అభివృద్ధికి పాటుపడ్డారు.దీనితో బీర్కూర్ మండలం నుండే కాక ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తుల వచ్చి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ఆలయ అభివృద్ధికి, ఆలయంలో నిర్వహించే శాశ్వత అన్నదాన పథకానికి విరివిగా విరాళాలు అందించారు. భక్తులు సమర్పించిన విరాళాలను ఆలయ కమిటీ సభ్యులు బీర్కూర్ యూనియన్ బ్యాంకు లో కమిటీలోని ఇద్దరు సభ్యులతో అకౌంట్ ఓపెన్ చేసి విరాళాలు జమ చేసారు. ఐతే అకౌంట్ హోల్డర్ గా ఉన్న పెద్ద మనుషులు కమిటీ సభ్యులకు చెప్పకుండా దాదాపు 30లక్షల రూపాయలు డ్రా చేసి స్వంతానికి వాడుకున్నారు. ఇది తెలిసిన కమిటీ సభ్యులు అడగగా డ్రా చేసింది వాస్తవమే, నా బిల్లులు వచ్చిన తరువాత ఒక రూపాయి వడ్డీతో చెల్లిస్తానని తెలుపడమతో కమిటీ సభ్యులు ఒప్పుకున్నారు. నెల క్రితం ఆ బడా నాయకుడు కి బిల్లులు రావడంతో కమిటీ సభ్యులు 30 లక్షలు వడ్డీ చెల్లించాలని అడగడంతో నేను చెల్లించను, నాకు ఇంకా బిల్లులు రావాల్సి ఉన్నాయి,బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి బిల్లులు రాకుండ అపుతున్నాడు. నా బిల్లులు వచ్చేంత వరకు డబ్బులు చెల్లించనని చెప్పడంతో కమిటీ సభ్యులు ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడింది.ఈ విషయం మండల ప్రజలు, వెంకన్న భక్తులకు తెలియడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు



# మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల పెన్షన్ పెంచాలని ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి

జిన్నారం, (శుభోదయం న్యూస్): మందకృష్ణ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అటువంటి ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా జిన్నారం మండలంలో మండల అధ్యక్షుడు కంది ప్రవీణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మస్కూరి సాయిలు మాదిగ హాజరవడం జరిగింది. ఆయన మాట్లాడుతూ వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ వృద్ధులకు వితంతులకు చేనేత గీత కార్మికులకు 4000 రూపాయల పెన్షన్ క్షీణిత బాధితులకు 15 వేల రూపాయల పెన్షన్ పెంచాలని ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడించడం జరిగింది. తదనంతరం ఎమ్మార్వో ఆఫీస్ ముంగట దారుణ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా మండల ఆఫీసర్ ఆర్ ఐ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డప్పు యాదగిరి మాదిగ, ఇది గాని రాజు మాదిగ, భాస్కర్ మాదిగ, కంది నరేష్ మాదిగ, రొయ్యపల్లి రవి మాదిగ అనిల్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇంటి సమస్యల పరిష్కారం కోసం మీవేంటే నేనుంటా

### -చెట్టిపల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్



మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):తెలంగాణ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం...పేద ప్రజల ను అభివృద్ధి పథం వైపు నడిపించడం లో నిరంతరం ప్రజలతో కలిసి నడుస్తుదని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో అన్నారు.పేద ప్రజల కనీస అవసరమైన గూడు (ఇల్లు) నివాస యోగ్యంగా నిర్మించే ఉన్నత లక్ష్యం తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకుంది. అందులో భాగంగానే మొదటి విడతగా కొందరు లబ్ధిధారులకు ఇందిమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. రెండవ విడతలో మిగతా వారికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం, శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కృత నిశ్చయముగా వున్నారు. అందులో భాగంగానే మొదటి విడతలో మంజూరు అయిన
ఇండ్లు నిర్మాణం ప్రారంభం అయ్యాయి, ఇండ్ల నిర్మాణం లో లబ్ధిదారులకు ఏలాంటి సాంకేతిక సమస్యలు కానీ, అధికారుల వల్ల సమస్యలు తలెత్తినా,లబ్ధిధారులు ప్రభుత్వం సూచించే విధంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే దశలలో బిల్లులలో ఆలస్యం కానీ, ఇంకే రకమైన సమస్యలు వచ్చినట్లయితే మీ సమస్యలను నివృత్తి చేయుటకు నేను మరియు మండల కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికి అందుబాటులో ఉంటుంది మీ సమస్య పరిష్కారం అయ్యే విధంగా నేను మీకు అన్ని విధాలుగా సహకరిస్తాను. మీరు నన్ను సంప్రదించగలరు

# కనుమరుగైన కొత్త మల్లూరు పంచాయతీ సిబ్బంది

మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):కొత్త మల్లూరు పంచాయతీ కార్యదర్శి చెప్పిన వారి మాట పట్టించుకోని వైనంకొత్త మల్లూరు పంచాయతీలో ముగ్గురు మల్టీపర్పస్ వర్కర్స్ ఉన్నారు కానీ వారు మాటూరు చిరంజీవి, గుండారపు నరేష్, కొరసా దూలమ్మ



కొత్త మల్లూరు లో ఏ పని చేసిన మాటూరు చిరంజీవి తప్ప మిగతా ఇద్దరూ ఏ పని చేయటం లేదు ఈ విషయం గురించి పంచాయతీ కార్యదర్శి ఎన్ని సార్లు చెప్పినా కార్యదర్శి వాళ్లకు ఎన్నిసార్లు చెప్పినా కార్యదర్శి మాటను కూడా లెక్క చేయని వైనం
మండల ఎంపీడీవో , జిల్లా కలెక్టర్ , జిల్లా పంచాయతీ అధికారి దీని గురించి స్పందించవలసిందిగా కొత్త మల్లూరు పంచాయితీ గ్రామ వాసుల మనవిగుండారపు రమేష్, బట్ట చెంచు లక్ష్మి, బట్ట వెంకటనారాయణ, పొనగంటి గోవర్ధన్, స్వరూప, లక్ష్మన్ మునిగేల సాంబల్, మాటూరి రాధాకృష్ణ, గుమ్మలా రమేష్

# పాఠశాల భవనంకు కోటి రూపాయలు మంజూరు చేసిన ఎంపీ



గద్వాల్, జిల్లా ప్రతినిధి –రమేష్ (శుభోదయం న్యూస్) : ఉండవెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం శిథిలవస్థలో ఉండడంతో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి సోమవారం పరిశీలించి.. కోటి రూపాయలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లురవి పాఠశాల భవనంలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై తీశారు. ఉండవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.. ఇక్కడ చదివిన విద్యార్థులు దేశంలోని ప్రముఖ ఉన్నత ఉద్యోగాలు సాధించడం జరిగిందన్నారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి ఉండడంతో గత ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల భవనానికి కోటి రూపాయలు మంజూరు చేశామని తెలిపారు. నిధులు రాకపోవడంతో పాఠశాల భవన పనులు నిలిచిపోయాన్నారు. విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని కోటి రూపాయల సిఎస్ఆర్ గ్రాంట్ మంజూరు చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉండవెల్లి రైతు సంఘం సభ్యులు వివిధ వినతి పత్రాలు సమర్పించి ఎంపీ మల్లురవిని శాలువా పూలమాలతో సన్మానించారు.

# పలు కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ



రామగుండం మండలం, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): రామగుండం కార్పొరేషన్ గోదావరిఖని పట్టణంలో ఆర్.టి.సి. కాలనీ, కె.సి.ఆర్. కాలనీ, పద్మావతి కాలనీ, ఆర్.కె. గార్డెన్స్, మార్కండేయ కాలనీ, శ్రీ దుర్గానగర్, సాధనా నగర్, సాయినగర్ మరియు భవానీనగర్ ప్రాంతాలలో మొత్తం రూ. 186.50 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి కాలనీకి ప్రాధాన్యత ఇచ్చి సమగ్ర అభివృద్ధి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. పౌరుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతుల విస్తరణకు కృషి చేస్తున్నాం. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యేలా సమర్థవంతమైన ప్రణాళికతో పనులు చేపడుతున్నాం అని తెలిపారు



# జర్నలిస్టులకు సామాజిక న్యాయం దక్కాలి

### దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర సభల పోస్టర్ విడుదల చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్....

తెలంగాణ స్టేట్ బ్యూరో,దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్ ), సెప్టెంబర్ 15: దళిత జర్నలిస్టులకు సామాజిక న్యాయం దక్కాలని అ విధంగా ప్రభుత్వాలు అండగా నిలవాలని ఎస్ సి,ఎస్ టి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్ లోని అయన ఛాంబర్లో దళిత జర్నలిస్టుల పోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్ గారితో కలిసి పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ నెల 19 న రవీంద్రభారతి లో జరిగే దళిత జర్నలిస్టుల పోరం 10 వ రాష్ట్ర మహాసభకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. తప్పకుండ రాష్ట్ర సభకు హాజరువుతా అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దళిత జర్నలిస్టులు మంచి వార్తలు రాయాలని సమాజానికి ప్రభుత్వానికి వారధిగా ఉండాలని పేర్కొన్నారు. మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి ధనుష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగత్ ప్రకాష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివ కుమార్, పెద్ది గారి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ళ సిటీ ప్యాలెస్ గల్లీలో సిగరెట్టు మత్తులో యువత(విద్యార్థులే)

శంకర్ పల్లి/ 15 సెప్టెంబర్, శుభోదయం ప్రతినిధి ప్రవీణ్: పొగంత్రగడమే తప్పుపైగా బహిరంగ ప్రదేశాల్లో మనుషుల మధ్య తీవ్రమైన పొగ ఊదుతూ మరీ ఆస్వాదిస్తున్నారు.దాదాపు గల్లీ నిండా 25 మంది విద్యార్థులు చేవెళ్ళలో షాబాద్ చౌరస్తాలో ఉన్న టీ టైమ్ అలాగే ఎం జి హోటల్ లో కూడా విచ్చల విడిగా బహిరంగ ప్రదేశాల్లో పొగత్రాగడం వల్ల ఇబ్బంది పడుతున్న జనాలు హోటల్స్ యజమానులు ఇవేమీ పట్టించుకోకుండా నిర్లక్ష్యం బహిరంగ ప్రదేశాల్లో పొగత్రాగడం నేరమని ఎక్కడా కూడా ఎవరూ వాల్ స్టిక్కర్స్ వేసిన పాపాన పోలేదు. ఏకంగా ఒక హోటల్లో(టీ టైమ్) షాబాద్ చౌరస్తాలో అయితే స్మోకింగ్ జోన్ ఏర్పాటు చేసి అందులో ఇష్టం ఉన్నంత సేపు పొగ త్రాగండిమీ పొగ మీరే పీల్చుకొని మీ ఆరోగ్యం మీరే పాడు చేసుకోండి మాకు మాత్రం మీ గిరాకీ అయితే చాలు అన్న చందాగా స్మోకింగ్ జోన్ బోర్డు పెట్టి మరీ ఎంకరేజ్ మెంట్ చేస్తూ మిగతా వారికి కూడా ఆ పొగ ఉచితంగా ఇస్తున్నారు (దయచేసి మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు సంబంధిత అధికారులు ఈ విషయాన్ని ప్రత్యేక చొరవ తీసుకుని బహిరంగ ప్రదేశాల్లో పొగత్రాగడం పట్ల చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి) అలాగే.....

విద్యార్థి సంఘాలు కూడా మీరు చేస్తున్న పోరాటాలతో పాటు విద్యార్థులు బానిసవుతున్న వ్యసనాలకు దూరంగా ఉండాలని కూడా తాము మొదటగా వీటి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారి జీవితాల్లో వెలుగు నింపాల్సిన బాధ్యత కూడా విద్యార్థి సంఘాలదే..! వారి హక్కుల కోసమే కాదు విద్యార్థి జీవితాల్లో కూడా మార్పు తీసుకొచ్చేవిధంగా కూడా తాము ముందుండాలి






# బాల్య వివాహాలను అరికట్టేందుకు మత పెద్దలతో అవగాహన కార్యక్రమం

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 15:- బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని విజన్ సంస్థ డైరెక్టర్ వంగరి కైలాస్ పిలుపునిచ్చారు.బాల్య వివాహాలు లేని భారత్ మనందరి కల కావాలని అన్నారు.రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు యాక్సెస్ టు జస్టిస్ సౌజన్యంతో విజన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఏడుపాయల ఆలయం,చాకిరిమెట్ల ఆంజనేయస్వామి ఆలయం,మెదక్ చర్చిలో మతపెద్దల సమక్షంలో బాల్య వివాహాల నిరోధక చట్టం వాటి దుష్ప్రభావాలపై వివరించడం జరిగిందని అన్నారు.ఆలయాలు,మసీదులు,చర్చీలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, విజన్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజులుగా అన్ని మతస్థలాల్లో ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.బాల్య వివాహాలపై సమాచారం తెలిసినవారు వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా డయల్ 100కు ఫిర్యాదు చేయాలని అన్నారు.చట్టానికి విరుద్ధంగా బాల్య వివాహం నిర్వహిస్తే రూ.1 లక్ష జరిమానా,రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజు,కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ యాదగిరి,సంజీవ్,ఆలయాల మతపెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# ఆకుల రంగుల పట్టికతో ఎరువుల ఆదా కోసం క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 15:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణ శివారులో సోమవారం నాడు అశోక్ అనే రైతు పొలంలో క్షేత్ర ప్రదర్శన వ్యవసాయ ఆధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ ఆకుల రంగుల పట్టిక సహాయంతో ఆకు యొక్క రంగును బట్టి ఎరువులను వేసుకున్నట్లయితే నియమిత మోతాదులో ఎరువుల వాడకం వల్ల పంటలకు చీడపీడల బెడద తగ్గుతుంది.సాధారణంగా రైతులు మోతాదుకు మించి ఎరువులు వాడడం ముఖ్యంగా నత్రజని సంబంధిత ఎరువులను వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ప్రతి పంటకు సూచించిన మేరకు కాకుండా ఎక్కువ మొత్తంలో ఎరువులు వేయడం జరుగుతుందన్నారు.ఎక్కువ ఎరువులు వేయడం ద్వారా పంట దిగుబడి ఎక్కువగా పెరుగుతుందని రైతులు అపోహ పడతారు కానీ పంట తన సామర్థ్యం మేరకు మాత్రమే ఎరువులను వేరు వ్యవస్థ ద్వారా శోషించి ఆ రకం యొక్క సామర్థ్యమును బట్టి దిగుబడి రావడం జరుగుతుందన్నారు.రైతులు నత్రజని సంబంధిత ఎరువులు ముఖ్యంగా యూరియా ఎరువును ఎక్కువగా వేయడం ద్వారా పంట ఎక్కువగా పచ్చబడటం వలన ఎక్కువ దిగుబడి వస్తుందనే అపోహ ఉంది.పంట యొక్క ఆకుల రంగుల తీవ్రతను బట్టి ఎరువుల మోతాదు అతి సులభంగా గుర్తించే విధంగా ఆకుల రంగుల పట్టికను ప్రవేశపెట్టడం జరిగింది.దీనికి ఎలాంటి సాంకేతిక నైపుణ్యం అవసరం లేదు కేవలం ఆకుల యొక్క రంగులను ఈ పట్టికలోని వివిధ దశల్లో ఉన్న రంగుల ఆధారంగా గుర్తించవచ్చన్నారు.ఒకటి రెండు దశలో లేత ఆకుపచ్చ రంగులో ఉన్నట్టయితే ఆ పంటకు నత్రజని ఎరువులు తప్పనిసరిగా వేయాలని మూడు నాలుగో దశ లో మధ్యస్థ ఆకుపచ్చ రంగులో ఉన్నట్టయితే కొంతమేరకు తగ్గించుకొని నత్రజని ఎరువులను వాడాలని ఐదు ఆరవ దశలో ఉన్నటువంటి ముదురు



ఆకుపచ్చ రంగులో ఉన్నట్టయితే వాటికి నత్రజనికి సంబంధిత ఎరువుల వాడకం తక్కువ చేసుకోవాలని అర్థం ఈ రంగుల ఆధారంగానే ఎరువులను వినియోగించడం ద్వారా నియమిత మోతాదులో ఎరువులు వాడుకొని మంచి దిగుబడులను సాధించవచ్చన్నారు.ఆకుల రంగుల పట్టిక ఉపయోగించి ఆకుల యొక్క రంగులను గుర్తించి ఎరువుల వాడకంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు అవగాహన కార్యక్రమం



రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 15:- రాష్ట్ర స్థాయి ఐసిడిఎస్ ప్రాజెక్టు పోషణ్ బి పడై బి' శిక్షణలలో భాగంగా మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో సెప్టెంబర్ 15,16,17 తేదీలలో అంగన్వాడీ టీచర్లకు శిక్షణా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ మూడు రోజుల పాటు జరిగే శిక్షణలో రామాయంపేట ఐసిడిఎస్ క్లస్టర్ పరిధిలోని ఏడు మండలాలకు చెందిన 11 సెక్టర్లలో మొత్తం 280 సెంటర్లు ఉండగా వాటికి సంబంధించిన 280 మంది అంగన్వాడీ టీచర్లు 265 మంది హాజరయ్యారని సిడిపిఓ స్వరూప రాథోడ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రోగ్రాం డైరెక్టర్ ఎన్ స్వరూప హాజరయ్యారు.ఆమె ఆధ్వర్యంలో హాజరైన టీచర్లకు 'పోషణ్ బి పడై బి' కార్యక్రమంపై సూపర్వైజర్లు ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల నైపుణ్యాలను పెంపొందించి సేవా కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలు పరచడానికి ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీలుగా బి.సుజాంగ్ పి.షైనీ సువైంగ్,సంధ్య,లక్ష్మి,శ్యామల తదితరులు పాల్గొన్నారు

# ఇంజనీర్ల దినోత్సవం

హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సివిల్ ఇంజినీరింగ్ అసోసియేషన్, సివిల్ ఇంజినీరింగ్ విభాగం, ఐఈఐ స్టూడెంట్ చాప్టర్ %-% ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి 164వ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15న జాతీయ ఇంజనీర్ల దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్రను గుర్తించి, సృజనాత్మకత మరియు అభివృద్ధి పట్ల అవగాహన కల్పించడానికి ఈ దినం ప్రత్యేకంగా జరుపుకుంటారు.

చైతన్య భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , హైదరాబాద్ లో సివిల్ ఇంజినీరింగ్ అసోసియేషన్ , సివిల్ ఇంజినీరింగ్ విభాగం మరియు ఐఈఐ స్టూడెంట్ చాప్టర్ %-% ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇంజినీర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది బోధనా మరియు అబోధనా సిబ్బంది, 350కిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ సి.వి. నర్సింహులు, ప్రిన్సిపాల్ %ఽ% ప్యాట్రన్, ముఖ్య అతిథి శ్రీ పి. సూర్య ప్రకాష్, ఫౌండర్ డైరెక్టర్, సత్యవాణి ప్రాజెక్ట్స్ అండ్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ , డాక్టర్ కె. జగన్నాథ రావు, హెడ్-సివిల్, డాక్టర్ కె. వసంత్, హెడ్-ఈసీఈ, డాక్టర్ జ్ఞానరంజన్ ఖుంటియా, కన్వీనర్ %ఽ% ఫ్యాకల్టీ కోఆర్డినేటర్-సి ఈ ఎ , డాక్టర్ భాస్కర్ దప్పురి, ఫ్యాకల్టీ అడ్వైజర్-ఐఈఐ స్టూడెంట్ చాప్టర్ లకు స్వాగతం పలుకుతూ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కార్యక్రమం దీపప్రజ్వలన, సర్ ఎం.వి. విగ్రహానికి పూలమాల వేసి, వినాయకునికి ప్రార్థనతో ఆరంభమైంది. ప్రిన్సిపాల్ స్వాగత ప్రసంగం చేసి విద్యార్థులను భవిష్యత్తు అవకాశాలకు



ప్రోత్సహించారు. డా. జగన్నాథ రావు సర్ ఎం.వి. గారి దేశీయ, అంతర్జాతీయ సేవలను గుర్తు చేశారు. డా. వసంత్ విద్యార్థులను ప్రేరేపించే మాటలు చెప్పారు. డా. ఖుంటియా సివిల్ ఇంజినీరింగ్ అసోసియేషన్ యొక్క లక్ష్యాలు, డా. భాస్కర్ ఐఈఐ స్టూడెంట్ చాప్టర్ కార్యకలాపాల గురించి వివరించారు.

ముఖ్య అతిథి శ్రీ సూర్య ప్రకాష్ "వికసిత్ భారత్ 2047 కోసం ఇంజినీర్లు" అనే అంశంపై విలువైన ఉపన్యాసం అందించారు. ఇంజినీరింగ్‌లో తాజా ధోరణులు, విద్యార్థుల ఉత్సాహాన్ని ప్రశంసిస్తూ ప్రసంగించారు. చివరగా డా. విశాల్ సింగ్ ధన్యవాదములు తెలియజేసి, రెండు విభాగాల విద్యార్థి సమన్వయకర్తల కృషిని ప్రశంసించారు

# దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కీలకం

**బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బీసీ నాగరాజ్.- కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజనీర్ల దినోత్సవ వేడుకలు.**



కుప్పం, సెప్టెంబర్ 15 దేశ నిర్మాణంలో ఇంజినీర్ల పాత్ర అపారమని, నూతన ఆవిష్కరణలతో సాంకేతిక రంగాన్ని ముందుకు నడిపించగల శక్తి ఇంజినీర్లలోనే వుందని బి.సి.ఎన్. విద్యాసంస్థల అధినేత బీసీ నాగరాజు అన్నారు. సోమవారం కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీర్ల దినోత్సవ వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. భారతరత్నసర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా జరిగిన ఈ వేడుకలో ప్రఖ్యాతుల జ్ఞాపకాలను స్మరించుకున్నారు.డా. బి.సి. నాగరాజ్ మాట్లాడుతూ, సర్ ఎం. విశ్వేశ్వరయ్య త్యాగాలు, కృషి, దేశాభివృద్ధికి ఆయన చేసిన నిరంతర ప్రయత్నాలు ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. విజ్ఞానం, శ్రద్ధ, అంకితభావమే విజయం సాధించడానికి మూలాధారాలు అని పేర్కొన్నారు. కుప్పం ఇంజినీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డా. ఎన్. సునీల్ రాజ్ మాట్లాడుతూ,ఈ తరానికి అత్యవసరం ఆవిష్కరణా దృక్పథం. ప్రతీ విద్యార్థి పరిశోధన, ప్రాజెక్టులు, స్టార్టప్‌ల వైపు అడుగులు వేస్తే సమాజానికి ఉపయోగకరమైన పరిష్కారాలు లభిస్తాయి అన్నారు. ప్రిన్సిపాల్డా. ఎస్. సుధాకర్ బాబు మాట్లాడుతూ,కళాశాల అధ్యాపకుల నిరంతర కృషి వల్లే విద్యార్థులు జాతీయ స్థాయిలో గౌరవప్రద ఫలితాలు సాధిస్తున్నారు. అధ్యాపకులు పరిశోధనలో మరింత ముందుకు సాగి, విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి" అని అభిలషించారు. తరువాత కళాశాల యాజమాన్యం విశిష్ట బోధన, శాస్త్రీయ పత్రాలు, పేటెంట్లు మరియు ఆర్ అండ్ డి. రంగంలో సాధించిన విజయాలకు గుర్తింపుగా అధ్యాపకులను ఘనంగా సన్మానించింది.ఇంజినీర్స్ దినోత్సవం సందర్భంగా కుప్పం ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం విద్యా, పరిశోధన రంగాలలో ప్రతిభ కనబరిచిన అధ్యాపకులను రూ.2 లక్షల విలువైన నగదు ప్రోత్సాహకాలు, ప్రశంసా పత్రాలు మరియు శాలువాలతో ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ కాలేజీ సీఈవో సాగర్ రాజ్, ఆర్ అండ్ డి డైరెక్టర్ డా. కోదండరామయ్య, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రాథమిక సహకార సంఘం బాధిత కుటుంబానికి చెక్ అందజేత



జుక్కల్ ఆర్ సి ప్రతినిధి - సయ్యద్ అతిక్ సెప్టెంబర్ 15(శుభోదయం న్యూస్ ) : ప్రాథమిక సహకార సంఘంలోని సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే , బాధిత కుటుంబలకు ఎల్లప్పుడూ సంఘం ఆదుకుంటుందని పెద్ద కొడప్ గల్ సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి తెలిపారు. సోమవారం రోజున పెద్ద కొడప్గల్ మండలంలోని శివాపూర్ గ్రామానికి చెందిన బస్సి మాధు జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించడంతో జనతా పర్సనల్ యాక్సిడెంట్ భీమా ద్వారా రెండు లక్ష రూపాయలు మంజూరు కాగా, బాధితుని భార్య బస్సీ సవితకు సహకార కేంద్రంలో భీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం సొసైటీ పర్సనల్ వైస్ చైర్మన్ సంగారెడ్డి, సొసైటీ డైరెక్టర్ నాగిరెడ్డి, భారతీయ కిసాన్ సంఘం పెద్ద కొడప్ గల్ గ్రామ అధ్యక్షులు కుమార్ సింగ్, మండల కిసాన్ సంఘం సహాయ కార్యదర్శి మల్లి కార్జున్ యాదవ్, తానాజీ రావ్ పాటిల్, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.